IN MEDIA PUBLICATION PVT LTD

@vaartanews @mvnewstv www.mivaartanews.com

TGBIL/25/A0512

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

హైదరాబాద్

బుధవారం 26 ఆగస్టు 2026

సంపుటి : 02

సంచిక :55

పేజీలు : 12 వెల : 5/-



వార్త

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు

91-8522888459 9515342857



SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




# ఆ వ్యక్తి భారత్ వ్యతిరేకి!

- రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన అనుమతులపై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అర్హతలేని వ్యక్తులను కలవాలనుకున్నారు
- రేవంత్‌రెడ్డిని కేంద్రం అడ్డుకుందని అనటం అర్ధరహితమన్న కిషన్‌రెడ్డి
- స్పష్టమైన కారణాల వల్లే విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని వెల్లడి
- సీఎం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన

హైదరాబాద్

రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం, ఈ అంశంపై హైదరాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఇలాంటి విషయాల్లో రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయడం, రాజకీయాలు ఆపాదించడం సరికాదన్నారు. అమెరికా పర్యటనపై సీఎం చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డిని కేంద్రం అడ్డుకుందని అనటం సరికాదన్నారు. కేంద్రం అనుమతి రాకుండానే ఆదరాబాదరాగా ముఖ్యమంత్రి పర్యటన పెట్టుకున్నారని, - మిగతా3లో

## ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ

# రుణాలపై దృష్టి



- మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- మూసీ ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి పెట్టాలని కమిషనర్లకు సూచన

హైదరాబాద్

మూసీ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవెలియన్‌లో మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌తో పాటు ఎఫ్‌టీఎల్, - మిగతా3లో



## ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

- 'దేశీయ సంస్థలకే డీఆర్‌డీఓ క్షిపణి టెక్నాలజీ'
- రాజ్‌నాథ్ సింగ్ కీలక నిర్ణయం
- డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీ బదిలీకి రక్షణ మంత్రి ఆమోదం
- దేశీయ తయారీ సామర్థ్యాలను మరింత పెంచడమే లక్ష్యం



## కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

- మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ
- కులగణనపై ప్రధాని మోదీకి ఖర్గే, రాహుల్ సంయుక్త లేఖ
- కులగణనలో తెలంగాణ, బిహార్ పద్ధతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన
- రెండు రాష్ట్రాల్లో కులగణనలో అనుసరించిన విధానం స్పష్టంగా ఉందన్న ఖర్గే, రాహుల్



## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

- ప్రతి భారతీయుడు గర్వపడాలి: ప్రధాని మోదీ.. 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు
- 2025–26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

# ఓటర్లకు సర్ నోటీసులు



- 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు విచారణ
- ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం
- అప్పీల్ కోసం డీఈవో కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు
- నోటీసులు, ఓటర్ల విచారణపై కీలక మార్గదర్శకాలు

హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న వారిని ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఎన్నికల అధికారులు విచారణ చేపట్టనున్నారు. నోటీసుల జనరేషన్, ప్రింటింగ్ ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి కానుంది. ఈ మేరకు నోటీసుల షెడ్యూల్, ముద్రణ, పంపిణీ, ఓటర్ల విచారణపై సీఈవో కార్యాలయం తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. సర్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వారీగా గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో నోటీసులు అందుకునే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు ఈఆర్వో, బీఎల్‌వోలకు సంబంధిత సూచనలను పాటించాలంటూ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా - మిగతా3లో



## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

- ఎస్ఐఆర్ నిర్వహించడానికి ధైర్యం, ఓటర్ల సహకారం అవసరం
- ఈసీఐ జ్ఞానేశ్ కుమార్
- ఎస్ఐఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించడానికి ఈసీకి ధైర్యం ఉండాలని వెల్లడి
- అందుకు ప్రజల నుంచి సహకారం కూడా అవసరమని అభిప్రాయం
- ఈసీకి ఓటర్ల నుంచి పూర్తి సహకారం లభించింది

# నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు

- సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు
- నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది
- అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి
- నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండి



హైదరాబాద్

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం–పునర్నిర్మాణం, అటవీ అనుమతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ అవసరాల కోసం దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ ప్రక్రియలపై సమగ్రంగా సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో

# డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు.

### పదేళ్లలో భారీ వృద్ధి

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే



కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది.

### 11 దేశాల్లో సేవలు

భారత్‌లో విజయవంతమైన యూపీఐ ఇప్పుడు అంతర్జాతీయంగానూ విస్తరిస్తోంది. ప్రస్తుతం 11 దేశాల్లో ఈ చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉంది. గ్రీస్, మాల్దీవులు తాజాగా యూపీఐ సేవలను స్వీకరించిన దేశాలుగా నిలిచాయి. భూటాన్, నేపాల్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్, ఖతార్ వంటి దేశాల్లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో విదేశాల్లో ఉన్న భారతీయులు, ఆయా దేశాల్లోని వినియోగదారులు సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడింది.

### జులైలోనే రూ.29.87 లక్షల కోట్ల లావాదేవీలు

యూపీఐ వినియోగం ఎంత భారీ స్థాయికి చేరిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులై నాటికి యూపీఐ నెట్‌వర్క్‌లో 741 క్రియాశీల బ్యాంకులు ఉన్నాయి. ఆ ఒక్క నెలలోనే 2365.8 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ అయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.29.87 లక్షల కోట్లుగా నమోదైంది. చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకు వివిధ అవసరాలకు యూపీఐని ప్రజలు ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్త రియల్‌టైమ్ చెల్లింపుల్లోనూ యూపీఐ తన ప్రత్యేకతను చాటుకుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రియల్‌టైమ్ చెల్లింపు లావాదేవీల్లో యూపీఐ వాటా దాదాపు 49 శాతంగా ఉంది. రిటైల్ డిజిటల్ చెల్లింపుల వృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన నివేదికలోనూ భారత్ సాధించిన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించింది.

### కొత్త ఫీచర్లతో మరింత సులభంగా


వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు యూపీఐలో కొత్త ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నారు. 2025లో ఆన్-డివైస్ అథెంటికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ వంటి సదుపాయాలను ఉపయోగించి యూపీఐ చెల్లింపులను ఆమోదించవచ్చు. అదే విధంగా ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ ద్వారా యూపీఐ పిన్ ఏర్పాటు ప్రక్రియను మరింత సులభతరం చేశారు. ముఖ్యంగా తొలిసారి యూపీఐని ఉపయోగించే వారు, సీనియర్ సిటిజన్లు, కార్డులు సులభంగా అందుబాటులో లేని వారికి ఈ సదుపాయం ఉపయోగపడనుంది.

# ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసిన అన్ని సంప్రదాయ క్షిపణి వ్యవస్థల సాంకేతికతను భారతీయ పరిశ్రమలకు బదిలీ చేసేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. దేశీయ సంస్థలు ఈ సాంకేతికతలను ఉపయోగించి భారత్‌లోనే క్షిపణులను తయారు చేసుకునేందుకు మార్గం సుగమమైంది. రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీని అర్హత కలిగిన భారతీయ సంస్థలకు బదిలీ చేయనున్నారు. ఇందుకోసం అవసరమైన అర్హతలు, ధ్రువీకరణలు, నియంత్రణ సంస్థల నిబంధనలను కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ద్వారా డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన క్షిపణి సాంకేతికతలు కేవలం ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితం కాకుండా, అర్హత ఉన్న దేశీయ పరిశ్రమలు కూడా వాటిని ఉత్పత్తిలోకి తీసుకురావడానికి అవకాశం లభిస్తుంది.

### ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

రక్షణ తయారీలో దేశీయ సామర్థ్యాలను పెంచడం, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో డీఆర్‌డీఓ టెక్నాలజీని భారతీయ పరిశ్రమలకు బదిలీ చేయడం కీలక అడుగుగా రక్షణ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. దేశ రక్షణ అవసరాలను దేశీయంగా తీర్చుకోవడంతో పాటు, భారతీయ సంస్థలకు అత్యాధుని రక్షణ సాంకేతికతలపై పనిచేసే అవకాశం కల్పించడం ద్వారా రక్షణ తయారీ రంగం మరింత విస్తరించనుంది. దీర్ఘకాలంలో దేశీయ రక్షణ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని



ప్రభుత్వం భావిస్తోంది.

### హైపర్‌సోనిక్ ఆయుధాలపైనా దృష్టి

ఇప్పటికే భారత్ స్వదేశీ హైపర్‌సోనిక్ ఆయుధాల అభివృద్ధిలో ముందడుగు వేస్తోంది. హైపర్‌సోనిక్ గ్లైడ్, క్రూయిజ్ క్షిపణి సాంకేతికతలపై డీఆర్?డీఓ పరిశోధనలు కొనసాగిస్తోంది. అత్యంత వేగంతో ప్రయాణించే ఈ తరహా ఆయుధ వ్యవస్థలు భవిష్యత్తు రక్షణ అవసరాల్లో కీలకంగా మారనున్నాయి. ఇలాంటి అధునాతన సాంకేతికతలపై దేశీయంగా పరిశోధన, అభివృద్ధి సామర్థ్యాలను పెంచుకోవడం ద్వారా రక్షణ రంగంలో భారత్ వ్యూహాత్మకంగా మరింత బలోపేతం కావాలని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీని దేశీయ పరిశ్రమలకు బదిలీ చేయాలని నిర్ణయించింది. రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధి నుంచి భారీ స్థాయి ఉత్పత్తి వరకు దేశీయ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచే ప్రయత్నాల్లో ఇది మరో ముందడుగుగా నిలవనుంది.

### 12 ఏళ్లలో నాలుగు రెట్లు పెరిగిన రక్షణ ఉత్పత్తి

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దేశ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రస్తావించారు. గత 12 ఏళ్లలో దేశ రక్షణ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. దేశీయ రక్షణ పరిశ్రమ విస్తరిస్తోందని, తయారీ సామర్థ్యాలను మరింత పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రక్షణ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, రక్షణ ఉత్పత్తి విలువ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15.6 శాతం పెరిగింది. 2020-21లో రూ.84,643 కోట్లుగా ఉన్న రక్షణ ఉత్పత్తి విలువ 2024-25 నాటికి గణనీయంగా పెరిగింది. 2013-14తో పోలిస్తే స్వదేశీ రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

### రికార్డు స్థాయిలో ఎగుమతులు

భారత్ రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో భారత్? రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.38.424 కోట్లకు చేరాయి. ప్రస్తుతం 80కు పైగా దేశాలకు భారత్? రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్య సాధనలో దేశీయ పరిశ్రమల పాత్ర కీలకం కానుంది. ఇక భారత రక్షణ పారిశ్రామిక వ్యవస్థలో ప్రైవేటు రంగం కూడా కీలక భాగస్వామిగా మారుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం రక్షణ ఉత్పత్తిలో ప్రైవేటు రంగం వాటా సుమారు 24 శాతంగా ఉంది. రక్షణ ప్రభుత్వం రంగం సంస్థలు, ఇతర ప్రభుత్వ రంగం సంస్థలు కలిపి దాదాపు 76 శాతం ఉత్పత్తిని అందించాయి.

# కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

దేశంలో చేపడుతున్న కులగణన విధానంపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి ప్రశ్నించారు. కులగణన కోసం ప్రస్తుతం రూపొందించిన ప్రశ్నావళిని పూర్తిగా రద్దు చేసి, రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజలతో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న విధానాన్ని తాము అంగీకరించడం లేదని స్పష్టం చేశారు. కులగణనలో ఓపెన్ ఎండెడ్ ప్రశ్నల విధానం తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.

### ప్రధానికి మూడోసారి లేఖ

కులగణన అంశంపై ఖర్గే, రాహుల్ గాంధీ ఆగస్టు 20న హిందీలో ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ లేఖ వివరాలను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మీడియాకు వెల్లడించారు. ఈ అంశంపై కాంగ్రెస్ నాయకత్వం ప్రధానమంత్రికి లేఖ రాయడం ఇది మూడోసారి అని తెలిపారు. అయితే ఇప్పటివరకు ప్రధాని నుంచి ఎలాంటి సమాధానం రాలేదని చెప్పారు. ప్రస్తుత కులగణన ప్రక్రియలో తీసుకుంటున్న చర్యలు కేవలం 'వైట్‌వాష్' మాత్రమేనని జైరాం రమేశ్ విమర్శించారు. కులాల వాస్తవ సంఖ్య, సామాజిక-ఆర్థిక పరిస్థితిని కచ్చితంగా అంచనా వేయాలంటే సరైన విధానంలో కులాల వివరాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందని ఖర్గే, రాహుల్ తమ లేఖలో పేర్కొన్నారు.

### 'ఓపెన్ ఎండెడ్' ప్రశ్నతో సమస్యలు

ప్రస్తుతం కుల వివరాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం ఓపెన్ ఎండెడ్ ప్రశ్నావళి విధానాన్ని ఎంచుకుందని కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంటే వ్యక్తి తన కులం పేరును ఏ విధంగా చెబితే అదే పేరును నమోదు చేస్తారని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఒకే కులానికి వేర్వేరు పేర్లు, ఉపకులాల పేర్లు, భాషాపరమైన భేదాలతో కూడిన పేర్లు ఉన్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకే కులానికి చెందిన వ్యక్తులు వేర్వేరు పేర్లతో నమోదు అయితే, ఒక కులం అనేక వేర్వేరు కులాలుగా విడిపోయే



అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కులగణనలో వేలాది, లక్షలాది వేర్వేరు కులపేర్లు నమోదయ్యే ప్రమాదం ఉందని, అలా జరిగితే సేకరించిన డేటా ఉపయోగకరంగా ఉండదని పేర్కొన్నారు.

### ఓబీసీ జనాభాపై ప్రభావం

కులాల జనాభా కచ్చితంగా నమోదు కాకపోతే ఆయా వర్గాల సామాజిక, ఆర్థిక పరిస్థితిపై చేసే అంచనాలు కూడా తప్పుగా మారతాయని కాంగ్రెస్ నేతలు అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన వర్గాలు, ఇతర అణగారిన సముదాయాలకు దీనివల్ల నష్టం కలగవచ్చని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయ విధానాలకు సంబంధించిన నిర్ణయాలపై కూడా దీని ప్రభావం పడుతుందని ఖర్గే, రాహుల్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ప్రస్తుత ప్రశ్నావళి విధానంలో దేశంలోని ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అనేది స్పష్టంగా తేలే అవకాశం లేదని వారు పేర్కొన్నారు. కులగణనలో బ్యాక్‌వర్డ్ క్లాస్ అనే పదమే చేర్చలేదని వారు లేఖలో ప్రస్తావించారు.

ఈ సమస్యకు సులభమైన పరిష్కారం ఇప్పటికే ఉందని ఖర్గే, రాహుల్ సూచించారు. కులాల పేర్లతో ముందుగానే డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించి, అందులో నుంచి సంబంధిత కులాన్ని ఎంపిక చేసే విధానాన్ని తీసుకురావాలని కోరారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వివరాలను నమోదు చేసే సమయంలో ఇదే తరహా విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు సంబంధించిన ప్రభుత్వ జాబితాలు, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వంటి ఇప్పటికే అందుబాటులో ఉన్న జాబితాల ఆధారంగా కులాల జాబితాను రూపొందించవచ్చని సూచించారు. తెలంగాణ, బిహార్‌లో నిర్వహించిన కుల సర్వేల విధానాన్ని కేంద్రం పరిశీలించాలని ఖర్గే, రాహుల్ కోరారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ కులాల జాబితాను ఉపయోగించి వివరాలు సేకరించిన విషయాన్ని వారు ప్రస్తావించారు. తమ లేఖకు తెలంగాణ కుల సర్వే-2024, బిహార్ కుల సర్వే-2022లో ఉపయోగించిన కులాల జాబితాల ప్రతులను కూడా జత చేసినట్లు తెలిపారు.

## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించడానికి ఎన్నికల సంఘానికి ధైర్యం, ఓటర్ల నుంచి బలమైన సహకారం రెండూ అవసరమని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ సహకారం వల్లే కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇతర దేశాల నుంచి గుర్తింపు పొందగలిగిందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌కు ఓటర్ల నుంచి సహకారం పుష్కలంగా లభించిందన్నారు. లఖ్‌నవూలో ఎన్నికల సంఘం నిర్వహించిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్, ECINET' జరిగిన రెండో ప్రాంతీయ సదస్సులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఎస్ఐఆర్ నిర్వహణకు ఎన్నికల సంఘానికి ధైర్యం మాత్రమే కాదు. ఓటర్ల సహకారం కూడా అవసరం. ఎస్ఐఆర్ నిర్వహణకు ఈసీకి ఓటర్ల నుంచి ఆ సహకారం పుష్కలంగా లభించింది. అందుకే ప్రస్తుతం ఇతర దేశాలు భారత ఎన్నికల సంఘం వైపు చూస్తున్నాయి. ఈసీఐ నుంచి ఎంతో నేర్చుకుంటున్నాయి, ప్రశంసిస్తున్నాయి. అలాగే తమ దేశాల్లో కూడా ఇలాంటి ఎన్నికల విధానాలను అమలు చేయాలని భావిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియలపై అవగాహనను పెంపొందించడానికి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ చాలా అవసరం." భారతదేశంలో ఎన్నికలు రాజ్యాంగం, చట్టం, కేంద్ర ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సూచనల ప్రకారం జరుగుతాయని జ్ఞానేశ్ కుమార్ వివరించారు. అలాగే అన్ని దశల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధుల పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. దేశ ఎన్నికల విధానం, ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల నమోదు, పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు, అలాగే భారత ఎన్నికల సంఘం పాత్ర, పనితీరు గురించి విద్యార్థులు, యువ ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని జ్ఞానేశ్ కుమార్ నొక్కి చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో యువ ఓటర్ల నమ్మకం, అవగాహనతో కూడిన భాగస్వామ్యం ప్రజాస్వామ్య భవిష్యత్తుకు ఒక పెట్టుబడి అని జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకతతో కూడుకున్నదని తెలిపారు. లఖ్‌నవూ, ఉత్తర్‌ప్రదేశ్ ఓటర్లు చాలా చైతన్యవంతులని కొనియాడారు. అలాగే లఖ్‌నవూ నగరంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ఉన్నత విద్య కోసం ఐఐటీకి వెళ్లే ముందు తాను లఖ్‌నవూలోనే చదువుకున్నానని స్పష్టం చేశారు. చాలా కాలం తర్వాత ఉత్తర్‌ప్రదేశ్ ఓటర్లకు ఒక సందేశాన్ని అందించడానికి తాను లఖ్‌నవూకి తిరిగి వచ్చానని చెప్పారు.

### ఈవీలం గురించి ఏమన్నారంటే?

ఈవీఎంలపై వచ్చిన ఆరోపణలపైనా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పందించారు. ఈవీఎంలను ప్రభుత్వ రంగ సంస్థలే తయారు చేస్తాయని చెప్పారు. వాటికి ఇంటర్నెట్, బ్లూటూత్, వైఫై కనెక్టివిటీ లాంటి సదుపాయాలు ఏవీ ఉండవని వెల్లడించారు. దేశంలో సుమారుగా 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘంతో కోటి 80 లక్షల మంది పనిచేస్తున్నారని వివరించారు. ప్రస్తుత సోషల్ మీడియా కాలంలో విద్యార్థులు ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు లేదా ఇతరులతో దాన్ని పంచుకునే ముందు కచ్చితంగా దాని మూలాలను, ప్రామాణికతను సరిచూసుకోవాలని కోరారు. "దేశంలో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఓటర్ల కోసం ఎన్నికలు నిర్వహించడం ఒక భారీ టాస్క్‌లా ఉంటుంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగాలు రేయింబవళ్లు శ్రమిస్తారు. యువత ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలి. 18 ఏళ్లు నిండిన విద్యార్థులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి. ఎన్నికల సంఘం తన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఓటర్ల నమోదు కోసం వీలు కల్పిస్తోంది. యువత ఓటర్లుగా మారడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను కూడా ఎన్నికల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుకు యువత అత్యంత కీలకమైన చోదక శక్తి. యువత అవగాహనతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది" అని జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

## భారత్‌లో పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధులు

### 98% కేసులకు హెచ్1ఎన్1 వైరస్ రకమే కారణం: ఐసీఎంఆర్



భారతదేశంలో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న శ్వాసకోశ వ్యాధులకు హెచ్1ఎన్1 వైరస్ రకమే ప్రధాన కారణమని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్? మంగళవారం వెల్లడించారు. తాము పరీక్షించిన ఇన్‌ఫ్లూయెంజా-ఏ కేసుల్లో దాదాపు 98 శాతం ఈ వైరస్ రకానికే చెందినవని ఆయన తెలిపారు. వైరస్‌ల వ్యాప్తిని ఎప్పటికప్పుడు కనిపెట్టేందుకు, భారతదేశం ఒక బహుళ అంచెల, రియల్ టైమ్ వ్యాధి నిఘా నెట్?వర్క్?ను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఈ నిఘా వ్యవస్థ రాష్ట్ర స్థాయి డేటాను 'సమీకృత ఆరోగ్య సమాచార వేదిక' (ఐహెచ్ఐపీ), 'జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం(ఎన్‌సీడీసీ)తో అనుసంధనం చేస్తుందని తెలిపారు. దీనితోపాటు ఐసీఎంఆర్? నేరుగా ఆసుపత్రుల నుంచి సేకరించిన శాంపిల్స్ ద్వారా హెచ్1ఎన్1 వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు పెరుగుదలను తక్షణమే గుర్తించి, నివారణ చర్యలు తీసుకుంటుందని అన్నారు.

"దేశంలో ఏ వైరస్ ఎలా వ్యాప్తి చెందుతుందో మనకు ఎలా తెలుస్తుంది? కొవిడ్ తర్వాత, భారతదేశంలో ఏ సమయంలో ఏం జరుగుతుందో రియల్? టైమ్?లో గుర్తించే సామర్థ్యాన్ని మనం పెంచుకున్నాం. మేము బహుళ స్థాయిల్లో నిఘా పెడతాం. మొదట ఐహెచ్?ఐపీ, ఎన్?సీడీసీ నిఘా ద్వారా అన్ని రాష్ట్రాల నుంచి ఇన్ఫెక్షన్ల సమాచారం వస్తుంది. దాన్ని మేము తీసుకుంటాం. వారి ల్యాబ్?ల నుంచి వచ్చిన నివేదికలు కూడా మాకు అందుతాయి. ఇవి కాకుండా, ఈ హెచ్?1ఎన్?1 వైరస్? లాంటి పత్రతి సింద్రోమ్?లను కనిపెట్టడం కోసం, మేము దేశమంతటా 73 ల్యాబ్?లు/ ఆసుపత్రుల ద్వారా ఐసీఎంఆర్? సెంటినెల్? నిఘాను ఏర్పాటు చేశాం. ఇది ఎన్?సీడీసీ కంటే పై స్థాయిలో జరుగుతుంది" అని భారత వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్? రాజీవ్ బాల్? తెలిపారు.

### విపరీతంగా పెరుగుతున్న కేసులు

ఇతర శ్వాసకోశ వైరస్?లతో పోలిస్తే హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్లు దేశవ్యాప్తంగా విపరీతంగా పెరుగుతున్నాయని రాజీవ్ బాల్ తెలిపారు. అదే సమయంలో కొవిడ్-19 కేసులు స్థిరంగా తగ్గుముఖం పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. "ప్రస్తుతం శ్వాసకోశ నిఘా ప్రకారం, హెచ్1ఎన్1 (ఇన్‌ఫ్లూయెంజా-ఏ) ఎక్కువగా వ్యాప్తిలో ఉంది. మనుషులకు ఇన్‌ఫ్లూయెంజా-ఏ, ఇన్‌ఫ్లూయెంజా- బి అనే రెండు రకాలు వస్తాయి. ఇన్‌ఫ్లూయెంజా-ఏలో మేము ఎక్కువగా చూస్తున్నది హెచ్?1ఎన్?1 వైరస్?. ఇది సుమారు 97-98 శాతంగా ఉంది. కాగా హెచ్?3ఎన్?2 రకం వైరస్ కేవలం 2 నుంచి 3 శాతం మాత్రమే ఉంది. దీనితోపాటు విక్టోరియా లీనియేజ్?కి చెందిన ఇన్?ఫ్లూయెంజా-బి కూడా వ్యాప్తిలో ఉంది. ఇందులో రెండు రకాలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఒక్కటి మాత్రమే వ్యాప్తిలో ఉంది. అది కూడా అంత ఎక్కువగా లేదు. హెచ్1ఎన్1 మాత్రమే ప్రధానంగా ఎక్కువగా వ్యాప్తిస్తోంది. మూడోది సార్స్-కోవ్-2 (కొవిడ్-19) కేసులు అంతకు ముందు కొద్దిగా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇప్పుడు అవి తగ్గుముఖం పడుతున్నాయి" అని భారత వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్ చెప్పారు.

### ఈ వైరస్ లక్షణాలు ఇవే!

అయితే హెచ్1ఎన్1తో కూడిన ఈ సీజనల్ ఇన్?ఫ్లూయెంజా సాధారణంగా దానింతట అదే తగ్గిపోతుందని ఐసీఎంఆర్ ప్రకటించింది. జ్వరం, దగ్గు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు దీని సాధారణ లక్షణాలు అని పేర్కొంది. సరైన వైద్యం, రక్షణ, విశ్రాంతి ఉంటే చాలా వరకు ఈ వ్యాధి నుంచి కోలుకోవచ్చని స్పష్టం చేసింది. కాగా, దేశ రాజధాని దిల్లీలో స్వైన్‌ఫ్లూ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ సంఖ్య 2,300 దాటింది. ఈ ఏడాది దిల్లీలో ఇప్పటివరకు దాదాపు మూడు వేల ఇన్‌ఫ్లుయెంజా కేసులు నమోదయ్యాయని.. వాటిలో 2,308 హెచ్1ఎన్1 కేసులు ఉన్నాయని దిల్లీ వైద్యశాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని ఆయన పేర్కొన్నారు.

# ఓటర్లకు 'సర్' నోటీసులు



-మొదటిపేజీ తరువాయి

తెలియజేశారు. మార్గదర్శకాల్లోని ముఖ్యాంశాలను ఓటర్లకు స్పష్టంగా వివరించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు.

**ఓటర్లకు గడువు అడిగే అవకాశం**

ఓటర్ల విచారణ తేదీకి 48 గంటల్లోపే స్లిప్‌లను ముద్రించి బీఎల్‌వోల ద్వారా పంపిణీ చేసి ఆ వివరాలను యాప్‌లో నమోదు చేయాలి. నోటీసులు ఎందుకు జారీ చేశారు? విచారణకు ఏ తేదీన, ఎక్కడ హాజరు కావాలి? ధ్రువపత్రాలు ఏం తీసుకురావాలి తదితర వివరాలను ఓటర్లకు బీఎల్?వోలు స్పష్టంగా వివరించాలి. ఓటర్లు తమ ధ్రువపత్రాలను 3 వేదికల ద్వారా సమర్పించవచ్చు. ఓటరు పోర్టల్, బీఎల్‌వో యాప్, విచారణ సమయంలో నేరుగా హాజరై ఇవ్వొచ్చు.

**ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం**

నోటీసులు అందుకునే ఓటర్లు నేరుగా హాజరయ్యారా లేదా అని ఎన్నికల అధికారులు ధ్రువీకరించుకోవాలి. ఓటరుకు వివరణ ఇవ్వడానికి, ధ్రువపత్రాలను సమర్పించడానికి గడువు అడిగితే ఇవ్వాలి. ఓటర్ల తుది జాబితా ప్రకటన నాటికి నోటీసులు అందుకునే ఓటర్లపై స్పష్టమైన అవగాహన ఉండాలి. నోటీసులు అందుకునే ఓటర్లు సమర్పించే ధ్రువపత్రాలను సంబంధిత శాఖకు డీఈవోలు పంపించి ధ్రువీకరించుకోవాలి.

**ఈఆర్వో సంతృప్తి చెందకపోతే ఓటు తొలగింపు**

అన్-మ్యాపింగ్, పేరు, వయసులో దోషాలు మినహాయించి ఓటర్ల ధ్రువపత్రాలను ఈఆర్వోలు డీఈవోలకు పంపించాలి. జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ పత్రాలనే అప్‌లోడ్ చేసేలా చూడాలి. సమర్పించే పత్రాలతో ఈఆర్వో సంతృప్తి చెందకపోతే వెంటనే ఆ నిర్ణయాన్ని ఓటరుకు తెలియజేసి అదే సమాచారాన్ని ఫారమ్-7 ద్వారా అప్‌లోడ్ చేయాలి. దీన్ని గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాలయాల్లోనే విచారణ చేపట్టి సంబంధిత ప్రదేశం వివరాలను ఓటర్లకు తెలియజేయాలి. అప్పీల్ విచారణ కోసం డీఈవో కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఓటర్లు సమర్పించిన పత్రాలు, సమాచారంతో ఈఆర్వో సంతృప్తి చెందని కేసుల్లో మాత్రమే ఓటును తొలగిస్తున్నట్లు తెలపాలి.

**తొలగించిన ఓటర్ల వివరాలు చదివి వినిపించాలి**

సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో ముసాయిదా జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను గ్రామ సభల్లో చదివి వినిపించాలని అధికారులకు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం ఇచ్చినప్పటికీ ఏదైనా కారణంతో ముసాయిదా జాబితాలో ఓటు రాకపోతే వాటిని పరిశీలించాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, సవరణల విధానం, అవసరమైన డాక్యుమెంట్లపై గ్రామ, వార్డు సభల్లో అవగాహన కల్పించాలని సీఈవో తెలిపారు. నోటీసుల జారీ వేగం పెంచాలన్నారు. వివరణ ఇవ్వాల్సిన సమయం, ప్రాంతం నోటీసులో స్పష్టంగా ఉండాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

నోటీసులు వచ్చిన నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని తెలిపారు. రాజకీయ పార్టీలతో ప్రతీ వారం సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని అంశాలను గ్రామ, వార్డు సభల్లో చర్చించి బీఎల్‌వో వాటిని నోట్ చేసుకోవాలన్నారు. ఓటర్లలో విశ్వాసాన్ని పెంచి ఎన్నికల ప్రక్రియపై మరింత విశ్వసనీయతను తీసుకురావాలని సీఈవో కోరారు. అదనపు సీఈవో వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ సీఈవో జీఎస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విరమించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

# పోరాటం కొనసాగుతుంది

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' పేరుతో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చేపట్టిన దీక్ష ముగిసింది. రామచందర్‌రావుకు నిమ్మరసం ఇచ్చి బీజేపీ నేత లక్ష్మణ్ దీక్ష విరమింపజేశారు. నిన్న ఉదయం 11 నుంచి ఈరోజు మధ్యాహ్నం 2 వరకు దీక్షలో పాల్గొన్నారు. దీక్ష విరమణకు వైద్యులు ఆయనను పరీక్షించినప్పుడు బీపీ 90/60కి పడిపోయింది. దీక్ష విరమించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు.



**బీజేపీ పోరు ఆగదు**

దీక్షా శిబిరంలో పాల్గొన్న బీజేపీ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ ఇక్కడ విద్యార్థులు, టీచర్లను పట్టించుకోలేదు కానీ విదేశీ విద్యాసంస్థలు తీసుకొస్తా అంటున్నారని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు బీజేపీ పోరు ఆగదని స్పష్టం చేశారు. దేశ ప్రజలను సీఎం రేవంత్ తప్పుదోవ పట్టిస్తున్నారని లక్ష్మణ్ విమర్శించారు. గతంలో చాలా సీఎంలకు పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వలేదని, మీ యూపీఏ ప్రభుత్వం మీ కాంగ్రెస్ సీఎంలకి ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొట్టాలని చూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి మరీ యువతను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు తెలంగాణకు రాకుండా రాహుల్ గాంధీ తప్పించుకు తిరుగుతున్నారని, 'అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు తొడుగుతా అన్నారట' అని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు.

"అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు తొడుగుతా అన్నారట. సీఎం రేవంత్ ఇక్కడ విద్యార్థులు, టీచర్లను పట్టించుకోలేదు కానీ విదేశీ విద్యాసంస్థలు తీసుకొస్తా అంటున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసే వరకు బీజేపీ పోరు ఆగదు"

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు**

సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత సీఎందేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. సీఎం ఒకసారి తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలని సూచించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను బీజేపీ తీసుకుందని పేర్కొన్నారు.

'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

ఫీజు బకాయిలు అందక కాలేజీలే మూత పడుతున్నాయని, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదని, కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఫీజు బకాయిలు అడిగితే బెదరించడం తప్ప సాధించిందేమిటని ప్రశ్నించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రామచంద్రరావు దీక్షకు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వెల్లడించారు.

## హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల డ్రా తేదీలు ఖరారు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు 40,900 మంది అర్హులను గుర్తించినట్లు రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు లాటరీ ద్వారా ఇళ్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఇళ్లు రాని వారికి రూ.10 వేలు తిరిగి ఇస్తామని మంత్రి తెలిపారు. టవర్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ఎల్బీనగర్, గోషామహల్, నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల కోసం సెప్టెంబరు 3 వరకు దరఖాస్తు చేసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ టవర్ల నిర్మాణం, దరఖాస్తులు, లాటరీ ప్రక్రియపై సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. క్యూర్‌లోని 16 నియోజకవర్గాల్లో రూ.807 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్ల కోసం 60,720 మంది దరఖాస్తు చేశారు. దరఖాస్తుల్లో 40,900 మంది అర్హులు 19,820 అనర్హులుగా తేలినట్లు మంత్రి తెలిపారు.

**డ్రా రాకుంటే రూ.10 వేల తిరిగి ఇస్తాం**

అర్హులకు ఈ నెల 28 నుంచి 31 వరకు వివిధ ప్రాంతాల్లోని ఫంక్షన్‌హాళ్లలో దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా డ్రా ద్వారా ఇండ్లు కేటాయించనున్నారు. ఎల్ఐజీ ఫ్లాట్ల కేటాయింపు కోసం ఈనెల 28 నుంచి 31 వరకు కోసం లాటరీ ప్రక్రియ ఉంటుంది. ఈనెల 28న కౌకూర్, పాటిగడ్డ, జల్‌పల్లి, కుల్సుంపురా, ఈనెల 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ, బోయన్‌పల్లి, ఈనెల 29న బండ్లగూడ, నందిముసలిగుడ, ఈనెల 30న గాజుల రామారం, అంబర్‌పేట సిటీపోలీస్ లైన్స్, ఈనెల 30న గడ్డిఅన్నారం, పోచారం, ఈనెల 31న రాయదుర్గం, కేపీహెచ్‌బీ కాలనీ, ఈనెల 31న మైలార్‌దేవ్‌పల్లి, రెడ్ హిల్స్‌లో ఇళ్లకు లాటరీ నిర్వహించనున్నారు. ఇళ్లు రాని వారికి రూ.10 వేల తిరిగి ఇవ్వనున్నట్లు చెప్పారు.



**ఆత్మగౌరవంతో జీవించే అవకాశం**

ఎల్బీనగర్, గోషామహల్, ముషీరాబాద్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల గడువు సెప్టెంబరు 3తో ముగియనుంది. ఒక్కో నియోజకవర్గంలో 480 చొప్పున ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేదలకు అపార్టుమెంట్‌లో ఒక ఫ్లాటు ఇవ్వడం కాదని, ఒక కుటుంబానికి నగరంలో విలువైన ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ఇందిరమ్మ టవర్ల లక్ష్యమని మంత్రి తెలిపారు.

**ఏడాదిలోగా లబ్ధిదారులకు ఇళ్లు**

లబ్ధిదారులకు కేటాయించే ఇంటి వరకు సుమారు 60 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఉంటుందని మంత్రి అన్నారు. స్థలం ఉచితంగా ఇవ్వడంతో పాటు రిజిస్ట్రేషన్, రూ.5 లక్షల సబ్సిడీ ప్రభుత్వమే ఇస్తోందనిన్నారు. లబ్ధిదారుడు రూ.6 లక్షలు నాలుగు విడుతల్లో చెల్లించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్లకు కేపీహెచ్‌బీ కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లాంఛనంగా ప్రారంభించారు. ఏడాదిలోగా లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించనున్నట్లు మంత్రి తెలిపారు.

## ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణపై స్పష్టమైన విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భూసేకరణలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు. మూసీ ప్రాజెక్టు రెండో దశకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

**తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి సారించాలి**

మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కోసం తక్కువ వడ్డీకి రుణాల సమీకరణపై దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్కుకు మరింత ప్రచారం కల్పించాలన్నారు. టీడీఆర్‌పై ప్రతీ వారం సమీక్ష జరగాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్వీ కర్ణన్, వినయ్?కృష్ణా రెడ్డి, సృజన, నారాయణ రెడ్డి, మను చౌదరి, నరసింహ రెడ్డి, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు

-మొదటిపేజీ తరువాయి

ఈ అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారని, నిధుల కొరత కారణంగా రాష్ట్రంలోని ఏ సాగునీటి ప్రాజెక్టు పనులూ నిలిచిపోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి. నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత అవసరాలకు దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే తొలి విడతలో సుమారు రూ.1,056 కోట్లు, అనంతరం మరో రూ.1,500 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత పెండింగ్ ప్రక్రియలను రాబోయే నెల నుంచి నెలన్నర వ్యవధిలో గణనీయంగా పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన ప్రతిపాదనలు, అవార్డులు, టోకెన్ల ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. "మీరు ప్రక్రియ పూర్తి చేయండి... టోకెన్లు సమర్పించండి. డబ్బులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది. నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు" అని మంత్రి స్పష్టం చేశారు. పీడీ ఖాతాలో కాదు...ప్రభుత్వం నిధులు విడుదల చేసి జిల్లా ఖాతాలకు పంపించడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించరాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. డబ్బులు కలెక్టర్ పీడీ ఖాతాలోనో, మరో ప్రభుత్వ ఖాతాలోనో ఉండిపోతే నిధులు విడుదల చేసిన ప్రయోజనం ఏముంటుంది? భూమి కోల్పోయిన రైతు, నిర్వాసిత కుటుంబం చేతికి పరిహారం చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు" అని స్పష్టం చేశారు.

జిల్లా, భూసేకరణ కార్యాలయాలకు చేరిన నిధులను అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు వెంటనే బదిలీ చేయాలని ఆదేశించారు. భూసేకరణలో ప్రభుత్వ విజయాన్ని ఖాతాల్లో ఉన్న నిధులతో కాకుండా భూములు కోల్పోయిన వారికి వాస్తవంగా అందిన పరిహారంతోనే కొలుస్తామని స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు 40 వేల ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని, ఇందుకు సుమారు రూ.6,150 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,000 కోట్లకు పైగా నిధులు వివిధ భూసేకరణ కార్యాలయాలు, జిల్లా ఖాతాల్లో వివిధ దశల్లో ఉండి పంపిణీ కావాల్సి ఉందని సమీక్షలో వెల్లడైంది.

**రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణకే కేటాయించండి**

ప్రతి జిల్లా కలెక్టర్ రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణ పురోగతిని వ్యక్తిగతంగా సమీక్షించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూసేకరణ అధికారులు, నీటిపారుదల ఇంజినీర్ల మధ్య తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. చీఫ్ ఇంజినీర్లు కూడా తమ బాధ్యతను కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం చేసుకోకుండా, భూసేకరణ నుంచి ఆర్అండ్ఆర్, అటవీ అనుమతుల వరకు ప్రతి అంశంలో చొరవ చూపాలని సూచించారు. అవార్డులు పూర్తయిన వెంటనే మ్యూటేషన్, ఎన్‌కంబ్రెన్సుల తొలగింపు, సేకరించిన భూమిని అధికారికంగా నీటిపారుదల శాఖకు అప్పగించడం వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఆదేశించారు.

## ఆ వ్యక్తి భారత్ వ్యతిరేకి!

-మొదటిపేజీ తరువాయి

అమెరికా పర్యటనలో అర్హతలేని వ్యక్తులను కలవాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.



**రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు**

రేవంత్‌రెడ్డి గతంలో అమెరికా, లండన్, ఇతర దేశాల పర్యటనలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈసారి స్పష్టమైన కారణాల వల్లే విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తన పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదన్నారు.

న్యూయార్క్ మేయర్ మమ్దానీని కలవాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయని కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి, తనస్థాయికి తగిన వారితో చర్చించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లకుండా, కేవలం అధికారులను పంపించి కూడా పెట్టుబడులు సాధించవచ్చని కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

"న్యూయార్క్ మేయర్ మమ్దానీ, పాక్ అనుకూల, ఇండియాపై విషం చిమ్మే వ్యక్తి. భారత ప్రధాని మోదీని ఉగ్రవాదితో పోల్చిన వ్యక్తి మమ్దానీ. న్యూయార్క్‌లో హిందువులు నిర్వహించుకొనే పండగలపై ఆంక్షలు పెట్టిన వ్యక్తి మమ్దానీ. భారత్, హిందూ వ్యతిరేకి అయిన మమ్దానీతో సమావేశం ఎందుకు?"

**అప్పట్లో మోదీని అడ్డుకున్నారు**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొందరు సీఎంల విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వలేదని కిషన్‌రెడ్డి అన్నారు. 2005లో గుజరాత్ సీఎంగా మోదీ అమెరికా పర్యటనను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్నదని గుర్తుచేశారు. కేవలం పరిపాలనాపరమైన కారణాలతోనే అప్పట్లో విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని చెప్పారు.

"విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించటం సరికాదు. విదేశాల్లో మన సీఎంలు ఎవరిని కలుస్తారు, వాటితో దేశానికి ఏం ప్రయోజనం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుంది. మన దేశ విదేశాంగ విధానాన్ని బట్టే కేంద్రం అనుమతి ఇస్తుంది"

**సింగరేణి దుబారా ఖర్చులు తగ్గించాలి**

సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపులపైనా కిషన్‌రెడ్డి స్పందించారు. సింగరేణి సంస్థకు ఒడిశాలోని నైనీ కోల్‌బ్లాక్ ఇప్పించామన్నారు. తాడిచర్ల-2 గనులు, భద్రాద్రి జిల్లాలోని కోయగూడెం బ్లాక్-3 కూడా సింగరేణికి ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. గతంలో ప్రైవేటు సంస్థకు ఇచ్చిన ఒప్పందాన్ని రద్దు చేసి సింగరేణికి ఇప్పించామని తెలిపారు. సింగరేణి సంస్థలో దుబారా ఖర్చులు తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. సింగరేణికి చెల్లించాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా చెల్లించాలని కోరారు. "కోయగూడెం బ్లాక్‌కు గతంలో వేలం జరిగితే సింగరేణి పాల్గొనకుండా నాటి సీఎం కేసీఆర్ అడ్డుకున్నారు. వేలంలో సింగరేణి పాల్గొనకపోవడంతో కోయగూడెం బ్లాక్ ప్రైవేటు వ్యక్తి చేతికి వెళ్లింది. ఇప్పుడు కోర్టులో సమస్య పరిష్కారం అయ్యి మళ్లీ సింగరేణికే దక్కింది. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోయిందని, కొత్త బ్లాక్‌లు దక్కించుకుంటేనే సంస్థ మనుగడ"

# సంపాదకీయం

## మోడీ 3.0 ఎందుకింత మెతక వైఖరి

నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇటీవలి పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలు గణనీయమైన ఆధిపత్యం ప్రదర్శించాయి. వీధి ఉద్యమాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న మెతక వైఖరి, దాని నిర్ణయాల దృఢత్వంపై సందేహాలు తలెత్తిస్తోంది.. తాజాగా ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ గాంధీ చేసిన ధర్నా చర్చనీయాంశమైంది. పెల్లెట్ గాయాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ ఐదున్నర గంటలపాటు రోడ్డుపై కూర్చుని ధర్నా చేశారు. అయితే లలితా కుమారి కేసులో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఎఫ్ఐఆర్‌కు ముందు లోతైన దర్యాప్తు, చర్చలు అవసరం. ఆరు వారాల సమయం ఉన్నప్పటికీ, ధర్నా తర్వాతనే ఎఫ్ఐఆర్ నమోదు కావడం అనుమానాలకు తావిస్తోంది. ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం కావడంతో లెఫ్టినెంట్ గవర్నర్, హోం శాఖ అధికారుల అనుమతి అవసరం. అయినా ఈ ప్రక్రియకు ఐదున్నర గంటలు పట్టడం, లేదా ఉద్దేశపూర్వకంగా ప్రచార అవకాశం కల్పించడమా అనే ప్రశ్నలు బీజేపీ అనుచరుల్లోనూ వినిపిస్తున్నాయి. ముందే నమోదు చేసి ఉంటే ఈ మీడియా దృష్టి తప్పేది.రైతు ఉద్యమాల తర్వాత మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిన సందర్భాలు ఉన్నాయి. దీన్ని హింస నివారణకు తీసుకున్న నిర్ణయంగా చాలామంది అభివర్ణించారు. అయితే ప్రతిపక్షాలు వీధి ఆందోళనల ద్వారా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయవచ్చని గ్రహించినట్లు కనిపిస్తోంది. నోయిడాలో కార్మికుల ఆందోళన వెనుక అర్బన్ నక్సల్ ప్రభావం ఉందని చెప్పబడుతున్నా, అది సాధారణ ప్రజలకు అంతగా తెలియలేదు. అభిజిత్ దీప్కే నేతృత్వంలోని నీట్ లీకేజీ వ్యతిరేక నిరసనలు, సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష వంటి సందర్భాల్లో ప్రభుత్వం సమయానుకూలంగా నియంత్రించలేకపోయింది. పార్లమెంటు సమీపంలో హింసాత్మక పరిస్థితులకు అవకాశం ఏర్పడటం ప్రభుత్వ నిర్ణయాల్లో స్పష్టత లోపాన్ని సూచిస్తోంది. నక్సలైట్ సమస్య, ఈశాన్య రాష్ట్రాలు, మణిపూర్, నాగాలాండ్‌లోని అల్లర్లను కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా అదుపులో ఉంచింది. కానీ ఢిల్లీ విషయంలో మెతక వైఖరి కనిపిస్తోంది. అభిజిత్ దీప్కే పాఠశాలలను సందర్శించడం లాంటి చర్యలు అధికారం లేకుండానే జరుగుతున్నాయి. ఇది ఉపాధ్యాయుల కార్యకలాపాలకు ఆటంకం కలిగించినా, ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. జెన్‌జీ ఉద్యమాలు ఉధృతం కాకుండా ఉండాలని కోరుకున్నా, అతి మెతక వైఖరి వల్ల వ్యతిరేక ప్రభావం పడుతుందని విమర్శలు వస్తున్నాయి.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటికే పెల్లెట్ ఘటనలు, దాడులపై విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలో అదనపు ఎఫ్ఐఆర్‌లు, ధర్నాలు అవసరమా అనే ప్రశ్న ఉంది. ప్రభుత్వం గతంలో చూపిన దృఢత్వాన్ని ఢిల్లీ వంటి కీలక ప్రాంతాల్లోనూ కొనసాగిస్తేనే దాని నిర్ణయాలపై నమ్మకం నిలుస్తుంది. లేనిపక్షంలో వీధి ఆందోళనలు మరింత బలపడి, పాలనా సామర్థ్యంపై ప్రశ్నలు తీవ్రమయ్యే అవకాశం ఉంది..2014లో 'అచ్చే దిన్' నినాదంతో అధికారంలోకి వచ్చిన మోదీ, 2019లో పుల్వామా నేపథ్యంలో స్థిరమైన ప్రభుత్వ అవసరాన్ని నొక్కి చెప్పి 303 సీట్లు సాధించారు. 2024లో 'అబ్‌కీ బార్ చార్‌సౌ' పిలుపు ఉన్నప్పటికీ బీజేపీ 240 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ 99 సీట్లతో మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. రాహుల్ గాంధీ రెండు స్థానాల్లో విజయం సాధించారు. ఈ దశలో విపక్షాలు బలపడినట్లు కనిపించింది. అయితే తర్వాతి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మహారాష్ట్ర, హర్యానా, పశ్చిమ బెంగాల్‌లో సత్తా చాటింది. ప్రభుత్వం లేని రాష్ట్రాల్లో కూడా ఓట్లు, సీట్లు పెరిగాయి. 2025 చివరి నుంచి కాంగ్రెస్ విమర్శలు పదునెక్కినప్పటికీ, మోదీ వద్ద స్పష్టమైన ఇష్యూ లేకపోవడం గమనార్హం. ఇలాంటి సమయంలోనే ఆయన రెండు మాస్టర్ స్ట్రోక్స్ ప్రదర్శించారు.స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో మోదీ వాడిన 'దిమాగీ నక్సల్స్' పదం చర్చనీయాంశమైంది. దీనిని దేశ వ్యతిరేక శక్తులు, అభివృద్ధికి అడ్డుగా నిలిచేవారు అనే అర్థంలో వాడినట్లు అర్థం చేసుకోవచ్చు. ఆసక్తికరంగా, మావోయిస్టు పార్టీలు, వామపక్షాలు, ఎస్పీ, ఆర్జేడీ, టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు స్పందించలేదు. కానీ కాంగ్రెస్ నేత చిదంబరం తొలుత స్పందించి, ఆ తర్వాత పార్టీ, దాని అనుబంధ సంస్థలు ఈ పదాన్ని తమకు అన్వయించుకున్నాయి. మోదీ ఒక్కసారి చెప్పిన పదాన్ని కాంగ్రెస్ తరచూ వాడుతూ, తమను తాము ఆ వర్గంలోకి చేర్చుకున్నట్లు చిత్రం ఏర్పడింది. ఇది విపక్షాల మధ్య విభేదాలను బయటపెట్టింది. ఇతర పార్టీలు దూరం ఉండగా, కాంగ్రెస్ మాత్రం దానిని ఓన్ చేసుకోవడం రాజకీయంగా నష్టకరం.ఇక రెండో అంశం వందేమాతరం పూర్తిగా పాడాలనే చట్టం. ముస్లిం పార్టీలు కూడా దీన్ని వ్యతిరేకించలేదు. అన్ని పార్టీల నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆగస్టు 15న పాడకపోయినా లేచి నిలబడ్డారు. కమ్యూనిస్టులు, ఇతర విపక్షాలు స్పందించలేదు. కానీ కాంగ్రెస్ వైపు నుంచి సోనియా గాంధీ వందేమాతరం పాడుతుంటే ఆపే ప్రయత్నం చేసిన వీడియో వైరల్ అయి విమర్శలకు తావిచ్చింది. అంతేకాదు 1950లో నెహ్రూ తీర్మానం ప్రకారం వందేమాతరం పాడతామని కాంగ్రెస్ తీర్మానం చేసింది. దీంతో నెహ్రూ జిన్నా కోసం రెండు చరణాలకు పరిమితం చేసిన చరిత్ర ఉంది. పూర్తి పాట రాకపోయినా, పాట వచ్చినప్పుడు లేచి నిలబడి గౌరవించడం సాధారణం. ఇందులో కూడా కాంగ్రెస్ నేతలు ఇష్టపడకపోవడం, పాకిస్తాన్ ముస్లిం లీగ్‌కు అనుకూలం అనే ముద్రను బలపరిచింది. ముస్లిం ఓట్లకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్, అస్సాం, బెంగాల్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో అధికారంలో లేకపోవడం మరో వైరుధ్యం.ఈ రెండు అంశాలు కాంగ్రెస్‌ను సెల్ఫ్ గోల్స్ కొట్టుకునేలా చేశాయి. మోదీ ప్రస్తావించినప్పుడు ఇతర పార్టీలు నిశ్శబ్దంగా ఉండగా, కాంగ్రెస్ మాత్రం ప్రతిస్పందించి, తన స్థానాన్ని బలహీనపరిచుకుంది. జాతీయవాదం, దేశభక్తి అంశాల్లో విపక్షాల మధ్య సమన్వయం లేకపోవడం స్పష్టమైంది. రాబోయే రోజుల్లో ఈ రెండు అంశాలు కాంగ్రెస్‌ను నిరంతరం ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. పైచేయి సాధించిన దశలో వ్యూహాత్మకంగా వ్యవహరించకపోవడం, మోదీ వలను గుర్తించలేకపోవడం ప్రధాన కారణం.

# నాలుగు దేశాల జీడీపీ కంటే ఇండియన్ బిజినెస్ మ్యాన్ ఆదాయమే ఎక్కువ

**ముంబై :** భారత్‌లోని అత్యంత ధనిక కుటుంబాల జాబితా వెలువడింది. 2026 బార్క్లేస్ ప్రైవేట్ క్లయింట్స్ హురున్ ఇండియా మోస్ట్ వాల్యూయబుల్ ఫ్యామిలీ బిజినెస్‌లో భారత కుబేరుల జాబితా విడుదలైంది. ఈ లిస్టులో మొదటి స్థానంలో అంబానీ కుటుంబం, రెండో స్థానంలో అదానీ కుటుంబం ఉన్నాయి.ఈ జాబితా ప్రకారం, భారత్2లోని టాప్ 10 ధనిక వ్యాపార కుటుంబాల మొత్తం సంపదను కలిపితే 70.5 లక్షల కోట్లు అవుతుంది. లిస్టులోని టాప్ 300 కుటుంబాల మొత్తం సంపద విలువ 138 లక్షల కోట్ల రూపాయలు. ఇందులో ఒక్క అంబానీ కుటుంబం వద్దే 25.8 లక్షల కోట్ల రూపాయల ఆస్తి ఉంది. రెండో స్థానంలో గౌతమ్ అదానీ ఉన్నారు. వారి సంపద విలువ 19.6 లక్షల కోట్ల రూపాయలు. 138 లక్షల కోట్ల మొత్తాన్ని ఒక దేశ జీడీపీగా పరిగణిస్తే, అది ప్రపంచంలో 18వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుంది. ఈ సంపద సౌదీ అరేబియా, స్విట్జర్లాండ్, పోలాండ్, నెదర్లాండ్స్ వంటి అభివృద్ధి చెందిన దేశాల మొత్తం జీడీపీ కంటే ఎక్కువ.2025-26 ఆర్థిక సంవత్సరానికి భారతదేశ నామమాత్ర జీడీపీ 3.92 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు (సుమారు 328 లక్షల కోట్లు)గా ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఏప్రిల్ 2026 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్' నివేదిక ఆధారంగా ప్రభుత్వం 2026 ఆగస్టులో ఈ సమాచారం ఇచ్చింది. ఈ విలువతో భారత్ ప్రస్తుతం ప్రపంచంలో ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. 138 లక్షల కోట్ల రూపాయల మొత్తం ద్వారా అనేక పెద్ద మైలురాళ్లను సాధించవచ్చు. ఈ భారీ మొత్తంతో ఒక్కో నగరానికి 30 వేల కోట్ల రూపాయల చొప్పున 100 కొత్త స్మార్ట్ సిటీస్ నిర్మించవచ్చు. వీటిలో 100 శాతం అండర్‌గ్రౌండ్ విద్యుత్- వాటర్ పైప్ లైన్లు, ఏఐ పవర్డ్ ట్రాఫిక్ కంట్రోల్, మోడ్రన్ డ్రైనేజ్ సిస్టమ్ ఉంటాయి.

ఒక్కో ఆసుపత్రికి రూ. 500 కోట్ల ఖర్చుతో ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో అత్యాధునిక సౌకర్యాలతో 5000 భారీ ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించవచ్చు.

ఒక్కో స్కూలుకు 20 కోట్ల రూపాయల ఖర్చుతో 50000 హైటెక్ పాఠశాలలు నిర్మించవచ్చు. అందులో అత్యుత్తమ అంతర్జాతీయ స్థాయి సైన్స్, రోబోటిక్స్ ల్యాబ్స్, డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్స్, పెద్ద ప్లేగ్రౌండ్లు వంటి అనేక సౌకర్యాలు కల్పించవచ్చు.

38 లక్షల కోట్ల రూపాయలతో ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే తరహాలో 25000 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్‌వేలు వేయవచ్చు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు దేశంలోని ప్రతి ప్రధాన ఆర్థిక కేంద్రాన్ని కలుపుతుంది. దీని వల్ల లాజిస్టిక్స్ రెండింతల వేగంతో జరుగుతుంది.

ఈ మొత్తాన్ని భారత మొత్తం జనాభాలో (సుమారు 140 కోట్ల మంది) సమానంగా పంచితే, దేశంలో ప్రతి వ్యక్తి బ్యాంక్ ఖాతాలో 1 లక్ష రూపాయలు ఉంటాయి.

ముకేష్ అంబానీ ఇల్లు యాంటిలియా ప్రపంచంలో అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటి. ఈ డబ్బుతో యాంటిలియా వంటి 10000 లగ్జరీ ఇళ్లు నిర్మించవచ్చు.

ఈ భారీ మొత్తంతో 7000 రఫేల్ జెట్లు కొనుగోలు చేయవచ్చు.

ప్రపంచంలో అతిపెద్ద బంగారు నిల్వలు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వద్ద ఉండగా.. ఈ డబ్బుతో అంతర్జాతీయ మార్కెట్ నుంచి లక్షల కిలోల బంగారం కొనుగోలు చేయవచ్చు.

హురున్ ఇండియా రిపోర్ట్ ప్రకారం, భారత్‌లోని అత్యంత ధనిక వ్యాపార కుటుంబాల ప్రస్తుత ఆస్తుల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం.

| ర్యాంక్ | బిజినెస్ ఫ్యామిలీ | నెట్‌వర్త్ | కంపెనీ |
|---|---|---|---|
| 1 | అంబానీ కుటుంబం | రూ. 25.8 లక్షల కోట్లు | రిలయన్స్ ఇండస్ట్రీస్ |
| 2 | అదానీ కుటుంబం | రూ. 19.6 లక్షల కోట్లు | అదానీ గ్రూప్ |
| 3 | సునీల్ భారతి మిట్టల్ | రూ. 12.1 లక్షల కోట్లు | భారతి ఎంటర్‌ప్రైజెస్ |
| 4 | కుమార్ మంగళం బిర్లా | రూ. 8.14 లక్షల కోట్లు | ఆదిత్య బిర్లా గ్రూప్ |
| 5 | జిందాల్ కుటుంబం | రూ. 8.02 లక్షల కోట్లు | ఓపీ జిందాల్ గ్రూప్ |

అదానీ కుటుంబం, సునీల్ భారతి మిట్టల్ కుటుంబం కాకుండా దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించిన మరికొంతమంది మొదటి తరం వ్యాపార కుటుంబాలు ఉన్నాయి. దిలీప్ సంఘ్వీ కుటుంబం- రూ.4.55 లక్షల కోట్ల ఆస్తితో సన్ ఫార్మా దిలీప్ సంఘ్వీ కుటుంబం మొదటి తరం ధనవంతుల్లో మూడో స్థానంలో నిలిచింది. పూనావాలా కుటుంబం- రూ.2.98 లక్షల కోట్ల ఆస్తి విలువతో సీరం ఇన్‌స్టిట్యూట్ పూనావాలా కుటుంబం కూడా జాబితాలో చోటు దక్కించుకుంది. రాధాకిషన్ దమానీ కుటుంబం- రూ.2.86 లక్షల కోట్ల నెట్‌వర్త్‌తో అవెన్యూ సూపర్‌మార్ట్స్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ ఈ జాబితాలో ఉన్నారు.

# కాక్రోచ్‌లపై దండయాత్రలా!




దేశ రాజధానిలోని జంతర్‌మంతర్‌లో జెన్ జీ సాగించిన ఉద్యమం తర్వాత బీజేపీ, ఆరెస్సెస్‌లతోపాటు రాజకీయ పక్షాలన్నీ మేల్కొన్నాయి. ఆ తరానికి చేరువకావటానికి... దాని ఆశలేమిటో, ఆకాంక్షలేమిటో తెలుసుకోవటానికి ప్రయత్నించటం మొదలెట్టాయి. ఇవన్నీ ఆశావహమైన మార్పులకు సంకేతంగా అందరూ భావించారు. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఈ ఉద్యమాన్ని పాఠశాలలకు సైతం విస్తరించాలని సంకల్పించి, 'స్కూల్ ఠీక్ కరో' పేరిట వివిధ రాష్ట్రాల్లో బడుల స్థితిగతులు బయటపెట్టేందుకు నడుం కట్టింది. కానీ చాలాచోట్ల దానికెదురవుతున్న ఆటంకాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. రాజస్థాన్‌లో జైపూర్ సమీపంలోని రాంపురా కన్వర్‌పురా గ్రామంలో పట్టుమని పదిమంది కూడా లేని సీజేపీ బృందంపై గ్రామస్థులమని చెప్పుకున్నవారు రాళ్లతో దాడిచేశారు. ఒకరి చేయి విరగ్గొట్టారు. మహిళల్ని కూడా మినహాయించలేదు. వాహనాలు ధ్వంసం చేశారు. గొడ్లపాకలో నడుస్తున్న ఈ బడి గురించి ఒక చానెల్‌లో వచ్చిన కథనంతో జెన్ జీ ఆ గ్రామానికి వెళ్లింది. కొన్ని రోజుల క్రితం పశ్చిమ బెంగాల్‌లోనూ ఇంతే. ఒక పాఠశాల వీడియో తీసేందుకు అనుమతి కోరిన సీజేపీ కార్యకర్త ఇంటిపై గుంపు దాడిచేసి అతన్ని కొట్టబోగా, అడ్డొచ్చిన అతని తండ్రి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఉత్తరప్రదేశ్‌లో బడి పిల్లల్ని రెచ్చగొడుతున్నారంటూ పలు జిల్లాల్లో అనేకమందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. శిథిలావస్థలో ఉన్న బడుల్ని చూపించిన యూట్యూబర్‌లపై కేసులు పెట్టారు. బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లోనూ సీజేపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. ఈ పాలకులకు ఏమైంది? బడి బాగులేదంటే, ఉపాధ్యాయుల కొరత ఉందంటే, బడుగుల పిల్లలకు నాసిరకం చదువులే దక్కుతున్నాయంటే వీరెందుకు ఉలిక్కిపడుతున్నారు? బయటి ప్రపంచానికి తెలియకూడదని ఎందుకంత ఆత్రం? నిజానికి జంతర్ మంతర్ ఆందోళన ముగియటానికి కొంచెం అటూ ఇటూగా జెన్ ఆల్ఫా పిల్లలు రోడ్డెక్కారు.లక్నో శివారులో ఒక బడినుంచి వెల్లువలా బయటికొచ్చిన ఆడపిల్లలు రహదారిని దిగ్బంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వచ్చింది. పిల్లలు ఏకరువుపెట్టిన సమస్యలు, వారి భావోద్వేగాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. జిల్లా కలెక్టర్ వచ్చి హామీ ఇస్తే తప్ప ఆందోళన విరమించలేదు. ఆ వెంటనే నలుగురు కొత్త టీచర్లొచ్చారు. ఈమధ్య జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిందేమిటి? రాష్ట్రాల్లో పాలకులు చేస్తున్నదేమిటి? 'ఒక రోజు, ఒక యూనివర్సిటీ' కార్యక్రమం చేపట్టాలని కేంద్రమంత్రులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, పనితీరు స్థానిక ప్రతినిధులద్వారా తరచు తెలుసుకోవాలని కోరారు. అదే పని సీజేపీ చేస్తే తప్పేమిటి? సమస్యలేమిటో, పిల్లలు పడుతున్న బాధలేమిటో బయటి ప్రపంచానికి చెప్పడంకాక, వారివల్ల ఇంకేం జరుగుతుందని ప్రభుత్వాలు వణుకుతున్నాయి? స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలవుతున్నా ఒకే ఒక్క గదితో, అయిదు తరగతులకు ఒకే టీచర్‌తో కొన్ని బడులు నడుస్తున్నాయంటే వింతకాదా? దేశంలో ఏకంగా 29 లక్షలమంది పిల్లలు చదువుకునే బడులు ఏకోపాధ్యాయ పాఠశాలలు! బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రమే కాదు... ఇతరచోట్ల సైతం ఇలాంటి దుఃస్థితే. ఆంధ్రప్రదేశ్‌లో 2019--24 మధ్య వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎవరూ కోరకుండానే రూ. 11,700 కోట్లతో 'మన బడి: నాడు--నేడు' కార్యక్రమం కింద వేలాది పాఠశాలలకు సౌకర్యవంతమైన భవంతులు నిర్మించింది. కార్పొరేట్‌లను తలదన్నే సదుపాయాలు కల్పించింది. 38,059 బడుల రూపురేఖల్ని మార్చింది. మరిన్ని పాఠశాలలకు విస్తరించాల్సివున్న తరుణంలో... కూటమి ప్రభుత్వం వచ్చి కొత్త నిర్మాణాల సంగతలావుంచి, మెరుగుపడిన బడుల్ని కాస్తా నాశనం చేసిపెట్టింది. అందుకే సీఎంలంతా తమ నిర్వాకాన్ని సమీక్షించుకుని దిద్దుబాటుకు సిద్ధపడాలి. లక్ష్య నిర్దేశం చేసుకుని బడుల్ని బాగుచేస్తామని హామీ ఇవ్వాలి. అధికారం ఉందికదా అని పోలీసులతో, రౌడీలతో బెదరగొడదామనుకుంటే ఆ చర్యలు వికటిస్తాయి. మూర్ఖత్వాన్ని వదులుకుని సావధానంగా ఆలోచించటం... రేపటి పౌరుల శ్రేయస్సుకోసం సరైన నిర్ణయాలు తీసుకోవటం అవసరమని గుర్తించాలి.

# బలిపీఠాలవుతున్న ఆస్పత్రులు

రోగికి హాని చేయకుండా ఉండటమే ఆస్పత్రికి ఉండాల్సిన మౌలిక లక్షణమని ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు ఆద్యురాలైన ఫ్లోరెన్స్ నైటింగేల్ ఒక సందర్భంలో చెప్పారు. దురదృష్టవశాత్తూ ఈ లక్షణాన్ని అలవర్చుకోవటంలో మన ఆస్పత్రులు విఫలమవు తున్నాయి. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులన్న తేడా ఏం లేదు. మహారాష్ట్రలోని అమరావతి జిల్లా ఆసుపత్రిలో సోమవారం వేకువజామున నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో వెంటిలేటర్ పేలి ముగ్గురు నవజాత శిశువులు చనిపోయారు. ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. మూడు విభాగాలుగా ఉన్న ఆ యూనిట్‌లో 39 మంది నవజాత శిశువులుండగా మిగిలినవారిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. తరచిచూస్తే అసలు ఇలాంటి ఉదంతాలను ప్రమాదాలనవచ్చా అనే సందేహం తలెత్తుతుంది. నెలలు నిండకముందే పుట్టి సరిపడా బరువులేని పిల్లలూ, తీవ్ర అస్వస్థత పాలైన పిల్లలూ ఈ యూనిట్‌లో ఉంటారు. ఇలాంటివారిని కంటికి రెప్పలా చూసుకోవా ల్సిన ఆసుపత్రిలో వెంటిలేటర్ పేలిందంటే అర్థమేమిటి? అక్కడ రోజువారీ తనిఖీలు సక్రమంగా లేవని, కనీసం నిప్పును ఆర్పే యంత్రాలు కూడా మొక్కుబడిగా మిగిలాయని ఈ ఉదంతం జరిగేవరకూ ఎవరికీ తెలియలేదు. ఫలితంగా ఆ యూనిట్ మొత్తం తగలబడిపోయింది. అందరూ గాఢనిద్రలో మునిగివుండే వేళ పెద్ద చప్పుడుతో వెంటి లేటర్ పేలి, నిప్పు రాజుకున్నప్పుడు ఆ నవజాత శిశువుల తల్లులు మేల్కొని కేకలు పెట్టడంతో సెక్యూరిటీ సిబ్బంది సహా అందరూ వచ్చారు. కానీ తక్షణం మంటల్ని అదుపులోకి తీసుకురాలేని నిస్సహాయస్థితిలో ఎంతమంది ఉండి ఏం ప్రయోజనం? ఇటువంటి సందర్భాల్లో మంటలు వ్యాపించటం కాస్తయినా ఆలస్యమవుతుందిగానీ... వెనువెంటనే దట్టంగా పొగలు అలుముకుంటాయి. ఏం జరుగుతున్నదో, ఎవరెక్క డున్నారో తెలియని అయోమయం ఏర్పడుతుంది. కొందరైనా ప్రాణాలకు తెగించి వెళ్లకపోతే ప్రమాద తీవ్రత మరింత పెరుగుతుంది. వెంటిలేటర్ పనితీరు ఎప్పటికప్పుడు గమనించుకుంటే అది అసాధారణంగా వేడెక్కుతున్నదని సులభంగానే తెలుస్తుంది. విద్యుత్ వైర్ల లోపాన్ని పసిగట్టడానికి, దానంతటదే విద్యుత్ నిలిచిపోవటానికి అవసరమైన సాంకేతికతలు అందుబాటులోనే ఉన్నా ఇలాంటి విషాదం జరిగిందంటే ఎవరిని నిందించాలి? మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఈ ఉదంతంలో బాధ్యుల్ని గుర్తించి చర్యలు తీసుకుంటామంటున్నారు. మంచిదే. కారణాలు దర్యాప్తులో బయటపడతాయి. ఎవరినో బాధ్యులుగా గుర్తిస్తారు. మరి నిత్యమూ పర్యవేక్షించాల్సిన వ్యవస్థల నైతిక బాధ్యత మాటేమిటి? మనకు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ఉంది. నేషనల్ బిల్డింగ్ కోడ్ (ఎన్‌బీసీ) ఉంది. ప్రత్యేకించి ఆస్పత్రులకు సంబంధించి అయితే బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు నిబంధనలున్నాయి. ఎన్‌బీసీ ప్రకారం స్థానిక అగ్నిమాపక విభాగం నిశితంగా పరిశీలించి నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) ఇవ్వాలి. ముఖ్యంగా ఐసీయూలాంటి ప్రమాదాలు పొంచివుండే విభాగాలకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చూడాలి. రోగి భద్రత, ఆస్పత్రి ఆవరణలో అంటురోగాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో ఆ ఆస్పత్రికుండే సంసిద్ధత వగైరాలను వివిధ గీటురాళ్లతో గుర్తించి ఆస్పత్రులకూ, ఆరోగ్యసేవలందించే ఇతర సంస్థలకూ జాతీయ అక్రిడిటేషన్ బోర్డు ధ్రువీకరణ పత్రం జారీచేస్తుంది. వృత్తిపరంగా ఎలాంటి భద్రతలున్నాయో, సిబ్బంది ఆరోగ్యం, పని పరిస్థితులెలా ఉన్నాయో నిర్ధారించేందుకు ప్రోటోకాల్స్ ఉన్నాయి. ఇవన్నీ కాగితాల్లో భద్రంగా ఉంటాయి. చెప్పుకోవ టానికే ఇవన్నీ. కానీ ఆచరణలో అన్నీ నీరుగారుతున్నాయి. రెండు రోజుల క్రితం మధ్యప్రదేశ్ ఆస్పత్రిలో కూడా అగ్నిప్రమాదం జరిగి ఒక శిశువు చనిపోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఆరోగ్యమే మహాభాగ్యమంటారు. పౌరులకు మెరుగైన చికిత్స, ఆరోగ్యం అందించగలిగితే ఉత్పాదకత, సృజనాత్మకత పెరుగుతాయంటారు.

## ఎస్ఐఆర్ పై ఉప్పల్ కాంగ్రెస్ కమిటీ రివ్యూ మీటింగ్

---డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఎస్ఐఆర్ రివ్యూ మీటింగ్

ఉప్పల్,ఆగస్టు 25 ( మన మీ వార్త):






రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 డ్రాఫ్ట్ ఓటర్ లిస్టుపై ఉప్పల్ లో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ల అధ్యక్షతన జరిగిన ఈ రివ్యూ మీటింగ్ లో నేతలకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ లిస్టులో పేర్లు లేని వారు సంబంధిత బీఎల్ఓ దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. పేర్లు, అడ్రస్, ఇతర వివరాలు తప్పుగా నమోదైతే సవరించుకోవాలని సూచించారు. ఇందుకు గాను కాంగ్రెస్ బీఎల్ఏలు ఓటర్లకు సహాయం చేయాలని, ఏ ఒక్క అర్హులైన ఓటరు తమ ఓటు హక్కు కోల్పోకుండా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. మరోవైపు, అన్ని డివిజన్ కమిటీల నియామకాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డివిజన్ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి ,జిల్లా మైనారిటీ ఛైర్మెన్ అజ్జీద్ ,ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన డివిజన్ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక






మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి ఆగస్టు 25

ఈరోజు ఉదయం తుమ్మనపల్లి గ్రామ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీని ఎన్నుకోన్నారు అధ్యక్షులుగా శ్రీ బొక్కల రాంరెడ్డి వా/గా చంద్రారెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఉపాధ్యాక్షులుగా ఏనుగు తిరుపతి రెడ్డి, కోశాధికారిగా బొక్కల నందిరెడ్డి ,సహాయ కార్యదర్శిగా మిడిదొడ్డి మల్లిఖార్జున్, గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ అన్నాడి మాధవి-రవిందర్ రెడ్డి, గౌరవ సహాయ సలహాదారుగా శ్రీ యాళ్ళ యతీశ్వర్ రెడ్డి ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ యంపిటిసిలు గ్రామ యూత్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## వాహనాల బహిరంగ వేలం

### - ఎక్సైజ్ సి ఐ ఆర్ నరేష్ రెడ్డి

నర్సంపేట ఆగస్టు 25(వార్త ప్రతినిధి ) :



వివిధ కేసుల్లో పట్టుబడిన ఉన్న వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేట సిఐ ఆర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 27, 2026 (గురువారం) నాడు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న వ్యక్తులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో ఉదయం 9 గంటలకు నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు హాజరు కావాలని అధికారులు సూచించారు. ఆసక్తి ఉన్న వారు నిర్ణీత సమయానికి హాజరై వేలం ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

## హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో రెండు ఓపెన్ జిమ్‌లు ప్రారంభం

---ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం , ఆగస్టు 25 ( మన మీ వార్త):





హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో ప్రజల ఆరోగ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే దిశగా మరో ముందడుగు పడింది. అన్నపూర్ణ కాలనీ పార్కులో, సరస్వతి నగర్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్‌లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. హెచ్ఎంటీ నగర్, నాచారం డివిజన్లలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేయిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పార్కులు, ఓపెన్ జిమ్‌ల వంటి మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూ శాంతి నగర్ కాలనీ లో త్వరలో రూ.95 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభం

- ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, ఆగస్టు 25 ( మన మీ వార్త):





అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ శాంతి నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్లోని న్యూ శాంతి నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో రజిత పరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. న్యూ శాంతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. న్యూ శాంతి నగర్ కాలనీ లో డ్రైనేజీ సమస్య,సీసీ రోడ్డు శాశ్వత పరిష్కారానికి అతిత్వరలో 97లక్షలతో నిధులతో పనులు ప్రారంభమవుతాయని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు న్యూ శాంతి నగర్ కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ,ఏఈ రాజ్ కుమార్ ,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్ గుప్తా ,ఆంజనేయులు,డివిజన్ అధ్యక్షులు ఈగ అంజనీయులు ,శ్రీనివాస్,తెల్కల మోహన్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,నర్సింహ్మా, భాస్కర్,ఎ . లక్ష్మణమూర్తి, జె . సత్యం,రాఘవులు, ఎ . జగ్గపతి,గౌతమ్,వెంకటేష్,సతీష్,గా. శ్రీనివాస్,మహేష్,శ్రీను,నా.,రవీష్,కె . శ్రీనివాస్,భవానీ,శారద,పుష్,లత,సబిత,రజినీ,రూప,లక్ష్మి,, అనిత,లక్ష్మి,రేణుక,బుచ్చమ్,కోమలారాణి,రాజమణి,లక్ష్మి,అరుణమ్మ,యంబు,పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు కాలనీవాసులు పాల్గొన్నారు

# పాఠశాలల్లో హింసకు తావులేదు- బాలల భద్రతపై అవగాహన కార్యక్రమం

--- జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో

రామంతాపూర్, ఆగస్టు 25 ( మన మీ వార్త):






మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. జలీల్ పాషా నాయకత్వంలో, బి. జంగయ్య సహకారంతో రామంతాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో "హ్యాండ్స్ ఆఫ్ హోప్ -- బాలల భద్రత, రాజ్యాంగ విలువల అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఇటీవల కొన్ని సందర్భాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య తలెత్తిన అపార్థాలు భౌతిక ఘర్షణలకు దారితీస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరువైపుల నుంచి హింసకు పాల్పడటం ఏ సమస్యకూ పరిష్కారం కాదని నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలు భద్రత, గౌరవం, క్రమశిక్షణ, పరస్పర గౌరవానికి నిలయాలుగా ఉండాలని సూచించారు. బాలల భద్రత, శారీరక శిక్షలకు తావులేకుండా చూడటం, విద్యార్థులను అవమానించకపోవడం, వేధింపులు (బుల్లీయింగ్) నివారించడం, ఉపాధ్యాయులను గౌరవించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను విద్యార్థులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చెచ్చులు, మల్లేష్, అన్నయ్య, వాసెద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొని అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.
"సురక్షిత పాఠశాల -- సంతోషకరమైన పిల్లలు; వారికి మార్గనిర్దేశం చేయండి, బోధించండి, ఎప్పుడూ హాని చేయవద్దు" అనే సందేశాన్ని కార్యక్రమంలో ప్రధానంగా ప్రచారం చేశారు.

# చిలుకానగర్ డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

--- వయోవృద్ధుల హక్కుల పరిరక్షణే లక్ష్యం: సామాజిక సేవలో ముందుండాలని నిర్ణయం

చిలుకా నగర్ , ఆగస్టు 25 ( మన మీ వార్త ):






చిలకానగర్ డివిజన్‌లో వివిధ రంగాల్లో సేవలందించిన సీనియర్ సిటిజన్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి హక్కులు, సంక్షేమం, మానసిక ప్రశాంతతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్--చిలకానగర్ డివిజన్ ఏర్పాటుకు తొలి సన్నాహక సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. పుప్పాల వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి బొమ్మగాని దాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. సంఘాన్ని బలోపేతం చేయడం, సభ్యత్వాన్ని పెంచడం, సీనియర్ సిటిజన్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీలు, ప్రోత్సాహకాలు అర్హులైన ప్రతి వయోవృద్ధుడికి అందేలా కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు.

**అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు**

సంఘం కార్యకలాపాలను ప్రారంభించేందుకు తాత్కాలికంగా అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా బొమ్మగాని దాస్ గౌడ్, కో-కన్వీనర్‌గా రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు బోడ విద్యాసాగర్ను నియమించారు. కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ రెడ్డి, దేవుళ్ల పురుషోత్తం, ఆర్. బలరాం, దర్గా కృష్ణ, పల్లె రాములు, బసిరెడ్డి నారాయణరెడ్డి, నోముల సుధాకర్ రెడ్డి, ఎన్. భిక్షపతి, నాగు నరసింహ తదితరులను నియమించారు.
ప్రస్తుతం సంఘంలో 75 మంది సభ్యులు ఉండగా, తొలి సన్నాహక సమావేశానికి సుమారు 30 మంది సీనియర్ సిటిజన్లు హాజరయ్యారు.

**సంక్షేమానికి విస్తృత కార్యాచరణ**

సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీలు, ప్రోత్సాహకాలు అందేలా సహకరించడం, అవసరమైన వయోవృద్ధులకు సహాయ సహకారాలు అందించడం, న్యాయపరమైన సమస్యలకు న్యాయ సలహాలు అందించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్ల కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి కృషి చేయడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, సభ్యత్వాన్ని విస్తరించి సంఘాన్ని బలోపేతం చేయడం, సంఘ నియమ నిబంధనలు, విధివిధానాలను రూపొందించి క్రమబద్ధంగా నిర్వహించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది.

**"మానవ సేవే మాధవ సేవ"**

ఈ సందర్భంగా సంఘ కన్వీనర్ బొమ్మగాని దాస్ గౌడ్ మాట్లాడుతూ, "మానవ సేవే మాధవ సేవ. మానవ సేవకు మించిన సేవ మరొకటి లేదు. వయోవృద్ధులు తమ జీవితంలోని చివరి దశను ప్రశాంతంగా, గౌరవప్రదంగా, ఆనందంగా గడిపేలా చేయడం మనందరి బాధ్యత. ప్రతి సీనియర్ సిటిజన్‌కు అండగా నిలుస్తూ సంఘాన్ని ఆదర్శవంతమైన సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి" అని అన్నారు. "ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవితం కోసం కృషి" కో-కన్వీనర్ బోడ విద్యాసాగర్ మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్లకు మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవితం అందించేందుకు సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చిలకానగర్ డివిజన్‌లో సంఘాన్ని ఆదర్శవంతమైన సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

**పలువురు ప్రముఖుల మద్దతు**

సన్నాహక సమావేశంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు శామీర్పేట చంద్రయ్య, రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పెండెం నాగార్జున, సదాశివ రెడ్డి, పుప్పాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఏర్పాటుకు తమ సంపూర్ణ మద్దతు, సహకారం అందిస్తామని వారు తెలిపారు.
సీనియర్ సిటిజన్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, మానవ సేవ అనే మూడు ప్రధాన లక్ష్యాలతో చిలకానగర్ డివిజన్‌లో సంఘాన్ని బలోపేతం చేసి, ప్రతి వయోవృద్ధుడికి అండగా నిలవాలని సమావేశం ఏకగ్రీవంగా సంకల్పించింది.

## ఘనంగా అనంత్ మహదేవ్ తొలి జన్మదిన వేడుకలు

--- ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారి అనంత్ మహదేవ్ ను ఆశీర్వదించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 25 ( మన మీ వార్త):





చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేశ్ గౌడ్--హరిత దంపతుల కుమారుడు అనంత్ మహదేవ్ తొలి జన్మదిన వేడుకలు కొర్రెములలోని సీఎస్‌బీ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి అనంత్ మహదేవ్‌ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నేమూరి మహేశ్ గౌడ్--హరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి అనంత్ మహదేవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# ఆదివాసీలు ప్రజాసంఘాలపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలి

**- సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్షావలి**

**జవహర్ నగర్ ఆగస్టు25: (వార్త ప్రతినిధి)**

అప్రజాస్వామికంగా ఆదివాసీ, ప్రజాసంఘాలు, మేధావులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసి రాజకీయ ఖైదీలుగా జైల్లో మగ్గుతున్న వారిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్షావలి డిమాండ్ చేశారు. జవహర్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్షావలి ఆధ్వర్యంలో రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని మంగళవారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో రాజ్యాంగం కల్పించిన ప్రజా సంక్షేమాన్ని, దేశ అభివృద్ధిని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏళ్ళ తరబడి జైల్లో విచారణలు, బేయిల్లు లేకుండా ఏళ్ళ తరబడి ఉంటున్న వారిని చట్టబద్ధమైన చర్యలు తీసుకుకోని విడుదల చేయాలన్నారు. రాజకీయ ఖైదీల విడుదలకై ఈ నెల 29న ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



కాలేషా, సావిత్రి, సునీత, చంద్రమౌళి, మోనార్ దుర్గాప్రసాద్, నర్సింహా, శివన్నారాయణ, అరుణ, వెంకటాచారి, యాకస్వామి, ప్రవీణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన శాస్త్రీయంగా జరగాలి

**- బిసి దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్**

**- జన గణనలో కుల గణన శాస్త్రీయంగా చేపట్టాలని ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమం ప్రారంభం**

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి ఆగస్టు 25**

కులగనణ పై స్పష్టత ఇవ్వాలని బిసి దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.... ఈనెల 14న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో జనగణన షెడ్యూల్లోని పదవ అంశంలో షెడ్యూల్ క్యాస్ట్/ షెడ్యూల్ ట్రైబ్/ కులం అని మాత్రమే పేర్కొన్నారని, ఓబిసి/ ఎస్ ఈబిసి వర్గాలను విడిగా ప్రస్తావించకపోవడంతో వారిలో ఆందోళన నెలకొందని అన్నారు. ఓపెన్ ఎండెడ్ కుల నమోదు విధానం వల్ల ఎస్ఇసిసి -2011లో అక్షర దోషాలు, స్థానిక పేర్లు, పర్యాయ పదాలు, ఉప కులాల పేర్ల తేడాలతో అనేక రకాల విభజనలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ప్రతి కులానికి ప్రత్యేక డిజిటల్ కోడ్ కేటాయించాలని, జాబితాలో లేని కులాల కోసం ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డాక్టర్ అశోక్ సూచించారు. ఈ మేరకు మంగళవారం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, సెన్సెస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణకు లేఖ రాశారు. అంతేకాకుండా హుజురాబాద్ డివిజన్ కేంద్రంలో బండారి సదానందం ఆధ్వర్యంలో వివిధ బిసి కుల సంఘ నాయకులతో కలిసి బిసిల వాటాను శాస్త్రీయంగా తేల్చాలని, ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ నెంబర్ ను ఇస్తూ ఆ కులాలన్నింటిని బిసి కాలం పెట్టి అందులో చేర్చాలని డిమాండ్ చేశారు. కాగా ప్రజల చేత ఉత్తరాలు రాసి పోస్ట్ ఆఫీస్ లో వేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు బండారి సదానందం మాట్లాడుతూ... కుల గణన విధానం శాస్త్రీయంగా లేదని, చైతన్యవంతులైన బిసి ప్రజలు మరో మారు మోస పోవడానికి సిద్ధంగా లేరని, స్పష్టత, శాస్త్రీయత లేని కుల గణన విధానం మాపై రుద్దుతున్నారని అన్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసిల పక్షపాతిగా ఉన్న కూడా, దీనిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కులగణన నిష్పక్షపాతంగా జరిపించాలని కోరారు. లేనియెడల తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, బిసి




సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు కన్నబోయిన మహేందర్ యాదవ్, చేనేత సెల్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రామచంద్రం, పెద్దపాపయ్య పల్లి గ్రామ అధ్యక్షుడు సుంకేనపల్లి శ్రీనివాస్, సంఘెుశీ శ్రీనివాస్ (చిక్స్), సంఘెుశీ శ్రీనివాస్, (మెడికల్), పంజాల వెంకటేష్ గౌడ్, దాసరి తేజ, వేముల మల్లయ్య, పూలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొని కులగనణ శాస్త్రీయంగా చేయాలని డిమాండ్ చేస్తూ మలిదశ దేశవ్యాప్త ప్రధానమంత్రి కి కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని ప్రారంభించి ఉత్తరాలు రాశారు.

# ఎన్ సీసీ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**- సీకేఎం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోశయ్య**

**వరంగల్ ఆగస్టు25(వార్త ప్రతినిధి ) :**



డిగ్రీ విద్యార్థులు ఎన్ సీసీ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని సీకేఎం గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోశయ్య అన్నారు. మంగళవారం సి.కె.ఎం కళాశాల ఎన్ సీసీ ఆర్మీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో 2025-2026 ఎన్ సీసీ ప్రవేశాల ఎంపిక జరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోశయ్య మాట్లాడుతూ ఎన్ సీసి లో చేరడం వలన దేశభక్తి, క్రమశిక్షణ పెంపోందుతుందన్నారు.తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్ సీసీసి బి మరియు సి సర్టిఫికెట్స్ భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలకు సంబంధించినటువంటి ఉద్యోగాలకు మరియు పై చదువులు చదువుకునే వారికి ఈ సర్టిఫికెట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అందరూ ఎన్ సిసీలో చేరి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఎన్ సీసీ సర్టిఫికెట్స్ ద్వారా భారత ఆర్మీలో చేరి దేశ సేవ చేయడానికి,ఇతర అన్ని రంగాలకు సంబంధించినటువంటి పోటీ పరీక్షల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. దాదాపు 105 మంది వరకు ఎన్ సీసీ సెలక్షన్ లో పాల్గొన్నారు. విద్యార్థులకు మొదట ఎత్తు, బరువు, రన్నింగ్, సెట్ అప్స్, పుష్అప్స్ మెడికల్ ఎగ్జామ్ నకు సంబంధించినటువంటివి మరియు రాత పరీక్ష ద్వారా ఎంపిక నిర్వహించారు.




ఈరోజు ఎన్ సిసి లో ఎంపికైనటువంటి బాయ్స్ మరియు గర్ల్స్ కు ప్రిన్సిపల్ పోశయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ ఎస్ఎస్ రామదురై, కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, డాక్టర్ వరప్రసాద్, సూపరిండెంట్ శ్రీనివాస్, జె సి ఓ మారుతి, కమలాకర్, సీనియర్ క్యాడేట్స్ ఈశ్వర్, అఖిలాష్, అనూష, అక్షిత, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# జేకే అగ్రి సొల్యూషన్స్ తొలి వార్షికోత్సవం

- భూమి పునరుజ్జీవనంపై రైతులకు అవగాహన
- పంటలకు అవసరమైన పోషకాలపై సీఈఓ జయలక్ష్మి వివరణ
- రైతులకు చేరువగా వ్యవసాయ ఉత్పత్తులు: జయలక్ష్మి
- భూమి సారాన్ని పెంచడమే సంస్థ ప్రధాన ఉద్దేశం

**హైదరాబాద్,ఆగస్టు 25మీ వార్త స్టేట్ ఇంచార్జ్**

హైదరాబాద్‌లోని హబ్సిగూడ కిన్నెర గ్రాండ్‌లో జేకే అగ్రి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ప్రమోటర్లు, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ జయలక్ష్మి మాట్లాడుతూ.. భూమి తన సహజ సారాన్ని



కోల్పోకుండా పునర్జీవింపజేయడం, పంటలకు అవసరమైన పోషక విలువలను సమతుల్యంగా అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. నేలలో సేంద్రియ పదార్థాలు, సూక్ష్మ, స్థూల పోషకాల సమతుల్యత పంటల ఎదుగుదల, దిగుబడి, నాణ్యతపై ప్రభావం చూపుతాయని వివరించారు.
భూమి సారాన్ని మెరుగుపరచడంతో పాటు పంటలకు అవసరమైన పోషకాలను అందించే ఉత్పత్తులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడమే జేకే అగ్రి సొల్యూషన్స్ ప్రధాన ఉద్దేశమని ఆమె తెలిపారు. రైతులు తమ భూమి స్వభావం, పంట అవసరాలను అర్థం చేసుకుని సరైన పోషక ఉత్పత్తులను వినియోగించేలా అవగాహన కల్పించేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు.



రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు, భూసార పరిరక్షణ, పంటలకు అవసరమైన పోషకాలపై శాస్త్రీయ అవగాహన అందించడం ద్వారా వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సంస్థ భవిష్యత్తులో మరింతగా పనిచేస్తుందని జయలక్ష్మి పేర్కొన్నారు. తదుపరి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బొప్పన వేణుగోపాల్, మందలపు కనకేష్, జైకృష్ణ, ప్రమోటర్లు ప్రణిత, కృష్ణకాంత్‌తో పాటు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. సంస్థ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల కోసం.. ప్రగతి కోసం... ప్రభాకర్

**--నాచారం భవాని నగర్ కాలనీలో స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు**

**నాచారం , ఆగస్టు 25 ( మన మీ వార్త ):**





నాచారం డివిజన్‌లోని భవాని నగర్ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ చొరవ తీసుకున్నారు. కాలనీకి చెందిన స్థానికులు దూరవాణి ద్వారా తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ప్రభాకర్ సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.అనంతరం సంబంధిత ఉన్నతాధికారులతో, డీసీతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. స్థానిక ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెంచారం వినోద్ రెడ్డి, చెంచారం కృష్ణారెడ్డి, అనితారెడ్డి, సత్యలక్ష్మి, విజయ, రాజి, సౌమ్య, సరోజ, మంజు, రమ, లక్ష్మి, వనిత, పద్మ, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు. స్థానిక మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## స్కూల్ పిల్లలతో కలిసి మొక్కలు నాటిన సర్పంచ్



**ఖానాపురం ఆగస్టు25(వార్త ప్రతినిధి ) :**

వన మహోత్సవంలో భాగంగా సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో, ప్రధాన రహదారి వెంబడి మొక్కలు నాటారు. మొక్కల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండే పిల్లలలో మొక్కల పట్ల ప్రేమను పెంపొందించుకోవాలన్నారుచెట్టును నాటి దానిని కాపాడితే అది మనకు ప్రాణవాయువును ఇస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకొని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సునీత ఉపసర్పంచ్ ఉప్పు రాజు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇండియన్ బ్యాంక్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడికి సన్మానం.



**మన మీ వార్త ఆగస్టు 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కె. సురేష్ 'ఆల్ ఇండియా ఇండియన్ బ్యాంక్ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్' ఉమ్మడి రాష్ట్రాల ఈసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, డిపిఆర్ ఓ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శశీ, సుమన్, వెంకన్న తదితరులు పాల్గొని మేనేజర్ సురేష్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## దేవాపూర్‌లో ఘనంగా వన మహోత్సవం

**కాసిపేట, ఆగస్టు 25 : (మన మీ వార్త మండల ప్రతినిధి)**



దేవాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దేవాపూర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిడాం రాందాస్, ముఖ్య అతిథిగా ఫారెస్ట్ రేంజ్ అధికారి సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొక్కల ప్రాధాన్యాన్ని వివరించారు. మొక్కలు మనకు ప్రాణవాయువు, చల్లదనం, వర్షాలు, నీటి వనరుల పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మొక్కలను కాపాడుకుందాం.. భవిష్యత్తును పరిరక్షించుకుందాం అంటూ పాల్గొన్న వారు సందేశమిచ్చారు.

## లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో లైటింగ్ బోర్డు ఏర్పాటు

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి ఆగస్టు (25):**మండల పరిధిలోని సికింద్లాపూర్ లక్ష్మీ నృసింహ స్వామి కొండపై ఉన్న దేవాలయం ముందు మంగళవారం శంకు,చక్ర,నామాల లైటింగ్ బోర్డును ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి వాస్తవ్యులు వనపర్తి రాములు,స్రవంతి దంపతులు ఈ లైటింగ్ బోర్డును ఏర్పాటు చేసినట్లు ఆలయ ప్రధాన పూజారి ధనుంజయ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సారా శ్రీనివాస్, సర్పంచ్ అరుణ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్ కనిగిరి సుదర్శన్ మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో మృతి చెందారు.

మనోహరబాద్ ఆగస్టు 25 మన మీ వార్త ప్రతినిధి.



కాళ్ళకల్ గ్రామానికి చెందిన కనిగిరి సుదర్శన్ వయస్సు 56 సంవత్సరాలుగత మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ అకాల మరణం అందరినీ కలిచి వేసింది ఏడుగురు అన్నదమ్ములలో ఒక్కడు వారికి దూరం కావడం జీర్ణించుకోలేకపోయారు.ఁఆయన మరణం పట్ల స్నేహితులు గ్రామస్తులు ఆత్మీయులు తన తల్లి ఏడుస్తూ తన కొడుకు అందరిని వదిలి వెళ్ళిపోయాడని శోకసముద్రంలో తెలిపారు. ఆయన గత 30 సంవత్సరాలుగా పెయింటింగ్ పనిచేస్తుండేవాడు గ్రామంలో అతనొక్కడే పెయింటింగ్ వేసేవాడు ఉండడం ఆ ఒక్కడిని కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నారు. అందరు ఆయన రాసిన రాతలు వేసిన అమ్మవార్ల దేవాలయాలకు వేసిన పటాలు మర్చిపోలేమని గుర్తు చేశారు. అతనికి ఇద్దరు కుమారులు పృద్వితేజ, సాయితేజ, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు ఆయన మూడు సంవత్సరాలుగా ఆస్పత్రిలో చికిత్స పొందడంతో కుటుంబ బాధ్యతలు చిన్న వయసులో పిల్లలకు పెద్ద బాధ్యతలు చూసుకోవాల్సి వచ్చిందని ఆయన భక్తి పాటలు భజన పాటలు పాడుతూ తబలా వాయించేవాడని రాజకీయంగా యువ నాయకుడిగా సర్పంచ్ గా పోటీ చేశారు అలాగే అందరితో ప్రతి విషయంలో మర్యాదగా ఆప్యాయంగా ఉండేవారని పలువురు గుర్తు చేశారు.ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు ఆయన పార్థివ దేహాన్ని అన్ని పార్టీల నాయకులు మిత్రులు గ్రామస్తులు అందరు వచ్చి చివరి చూపు చూసి వెళ్ళారు.

## భూగులోని దేవాలయ సమీపంలో జిల్లా అడివి శాఖ ఆధ్వర్యంలో మన అడివి పచ్చదనం

– వనమాహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ




భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అదేవిధంగా అదనపు కలెక్టరు విజయలక్ష్మి చీఫ్ కన్వీజర్ డీఎఫ్ఓ డిపిఓ ఎఫ్ఆర్ఓ ఎంపీడీవో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కృష్ణన్న కోటంచ ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు భుగులోని వెంకటేశ్వర స్వామి చైర్మన్ గంగుల రమణారెడ్డి మండల అధ్యక్షుడు పున్నం రవి తిరుమలగిరి అధ్యక్షుడు నిమ్మల విజేందర్ ఉపసర్పంచి ఆకుతోడు తిరుపతి ఇందిరమ్మ కమిటీ మెంబర్ మంతపూర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారుప్రియమైన

## వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల ప్రతినిధి మన మీవార్త



మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి.. : కలెక్టర్ భవేష్ మిశ్రా

(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని కలెక్టర్? భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రెండు పడక గదుల కేటాయింపుపై కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు.

**అర్హు లకే కేటాయిస్తున్నాం..**

రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించడం జరుగుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఇంకా అర్హుల జాబితాను ఖరారు చేయని ఆయా మండలాల అధికారులు తక్షణమే లాటరీ విధానం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితా రూపొందించాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్నిచోట్ల డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, ప్రస్తుత పరిస్థితి, మిగిలి ఉన్న పనులు, అవసరమైన మరమ్మతులకు సంబంధించిన వివరాల గురించి కలెక్టర్ మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు.

కేటాయింపులకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి వచ్చేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్?వో గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీవోలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, హౌసింగ్ డీఈలు గంగాధర్, రాజ్యలక్ష్మి, ఏఈ నివర్తి, అన్ని మండలాల తహశీల్దార్లు, హౌసింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా నీట్--పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మన మీ వార్త ఆగస్టు 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలి. ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వర్షాభావ పరిస్థితులు, నీట్--పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి గార్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.

రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అనుసంధానిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సీఎస్ ఆదేశించారు.

ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు.

స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు.

తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

జిల్లా లో నర్సంపేట బిట్స్ కాలేజీలో సెంటర్ లో 132 మంది అభ్యర్థులకు పరీక్ష రాయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రానికి నిబంధనల మేరకు సంబంధిత శాఖల అధికారులను సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో విజయ ఈ, జిల్లా స్పోర్ట్ మరియు ఇంచార్జ్ పర్యాటక శాఖ అధికారి అనిల్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహ మూర్తి ,ఆర్టీసీ ఆర్ ఎం అర్పిత తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలి

– రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

మన మీ వార్త ఆగస్టు 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను రక్షించాలాని, ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

ప్రతి ఇంటా మొక్కలు నాటి పెంచడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత,గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ గార్లు పాల్గొని మొక్కలు నాటారు

అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందన్నారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు.

ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు.

సకాలంలో వర్షాలు కురవకపోవడానికి సరైన వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు.

వృక్షాలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లు అత్యంత అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి కోరారు.

మొక్కలను నాటడం తో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.

చెట్లను నరకకుండా కాపాడాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

వృక్ష సంపదతోనే పర్యావరణ సమతుల్యత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్ మాట్లాడుతూ వృక్ష సంపద సమృద్ధిగా ఉంటే వాతావరణ మార్పుల ప్రభావం తగ్గి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమకొండ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి

– కమ్యూనిటీ సోక్ పిట్స్ ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త ఆగస్టు 25
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆ శాఖ అధికారులను ఆదేశించారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, మహిళా సంఘాల (వీవో)భవనాలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్, పాఠశాలల్లో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్,తదితర అభివృద్ధి పనుల పురోగతిపై మంగళవారం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనుల పురోగతి గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ప్రతి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రగతి వివరాలను పంచాయతీరాజ్ డీఈలు, ఏఈలతో కలెక్టర్ సమీక్ష చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులు పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

మంజూరైన అభివృద్ధి పనులలో ఇంకా మొదలు కాని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీవో భవనాల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలన్నారు.

చిన్న చిన్న కారణాలతో అభివృద్ధి పనులను ఆలస్యం చేయకుండా పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలన్నారు.

చేపట్టిన అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలన్నారు.

కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణంతో గ్రామాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

కమ్యూనిటీ సోక్ పిట్స్ వల్ల కలిగే ప్రయోజనాలను గురించి తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించి మరిన్ని నిర్మించే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు.

కమ్యూనిటీ సోక్ పిట్స్ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. మురుగునీటిని సురక్షితంగా భూమిలోకి ఇంకింపజేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి కమ్యూనిటీ సోక్ పిట్స్



ఉపయోగపడతాయని, ఇళ్ల నుండి వచ్చే వృధా నీరు రోడ్లపై నిల్వకుండా నివారిస్తుందన్నారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపై మళ్ళీ వారం రోజుల్లో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

భవన నిర్మాణాలకు అనువైన స్థలాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తెలియజేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ( ఇంచార్జి )శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రావు, డీఈలు శ్రీనివాస రావు, రాజగోపాల్, శిరీష, శ్రీనివాస్ రెడ్డి, ఆయా మండలాల పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

# హన్మకొండ సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

మన మీ వార్త ఆగస్టు 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస చర్యలు, అటవీ అనుమతులు, భూబాధితులకు పరిహారం చెల్లింపుల పురోగతిపై నీటిపారుదల, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం అన్నీ జిల్లాల కలెక్టర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జలసౌధలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా వారీగా ప్రత్యక్షంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమీక్షలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతులు, పునరావాస చర్యలు, పరిహారం చెల్లింపులపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ వీసీ లో కలెక్టరెట్ నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ అనుమతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో… అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.





ప్రాజెక్టుల వారీగా, జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఆర్థిక శాఖ నుంచి కలెక్టర్ల ్రాణ ఖాతాలకు జమ అయిన నిధులు, భూబాధితులు, అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే చెల్లించిన పరిహారం వివరాలను సమీక్షించారు.

కలెక్టర్ల ్రాణ ఖాతాల్లో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ చెల్లింపులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను గుర్తించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి భూబాధితుడికి పరిహారం సకాలంలో అందేలా స్పష్టమైన గడువుతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, అటవీ అనుమతుల విషయంలో శాఖల మధ్య సమన్వయం పెంచి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి తెలిపారు.

నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రాజెక్టుల పురోగతికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి హనుమకొండ జిల్లాలో 647 ఎకరాల భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలియజేశారు. భూసేకరణకు సంబంధించిన అవార్డుల ప్రక్రియ కూడా కొనసాగుతున్నదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జ అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, గౌరవెల్లి ప్రాజెక్టు డీఈ చైతన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడడం మన అందరి బాధ్యత

ఖానాపురం ఆగష్టు25 (వార్త ప్రతినిధి మల్లేష్ ) :

పర్యావరణాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు , పీఏసీఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ లు అన్నారు. ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ అచ్యుతం అద్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో రైతువేదిక సమీపంలో, కేజీబీవీ పాఠశాల వద్ద, సైనిక్ స్కూల్ వద్ద ,విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడడానికి మొక్కలు ఎంతో దోహదపడతారన్నారు. మొక్కలు నాటి వాటి సంక్షణ చేస్తే భూమిపై ఉన్న జీవరాశులకు ప్రాణవాయువును అందిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు మంచి ప్రకృతిని అందించడానికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ వి. అద్వైత మాట్లాడుతూ ఖానాపురం మండలంలో పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, ఎల్‌నినో వంటి సహజ వాతావరణ విపత్తుల ప్రభావాన్ని తగ్గించడంలో భాగంగా వనమహోత్సవాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను సంబంధిత విద్యార్థులకు అప్పగించి, మొక్కల పెరుగుదలపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.




అలాగే అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలకు వాచ్ అండ్ వార్డ్ ఏర్పాటు చేసి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖానాపురం మండలంలోని మొత్తం 21 గ్రామపంచాయతీలలోనూ వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని ఎంపీడీఓ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు , పీఏసీఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ , ఏఎంసీ డైరెక్టర్ సారంగపాణి, ఉపసర్పంచ్ సారయ్య, మండల ప్రత్యేక అధికారి, డీటీడీఓ నారాయణ రెడ్డి , ఎంపీడీఓ వి. అద్వైత, డీఎల్‌పీఓ రాజీవ్, ఎంపీఓ ఎ. సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జనార్దన్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ

- మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్...

భూపాలపల్లి, 25 ఆగస్టు 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లి గోరి మండలంలో సుల్తాన్‌పూర్, కొత్తపల్లి గోరి, చిన్నకోడపాక గ్రామాల రైతు వేదికలలో నిర్వహించిన కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారులి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు. అనంతరం జగ్గయ్యపేట, సుల్తాన్‌పూర్, గోరుకొత్తపల్లి, చిన్న కోడెపాక, చెన్నాపూర్ గ్రామాల్లో మహిళా సంఘాలకు సంబంధించిన వివో (వివో) భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వివో భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై అవగాహన కల్పించాలి

మన మీ ఆగస్టు 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనైనది. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్ గారు పాల్గొన్నారు. ఈ నెల 27 నుంచి అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సమావేశాల్లో సంబంధిత దీూాలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను ప్రజల సమక్షంలో ప్రదర్శించి, తప్పులు, మార్పులు, కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని సూచించారు. అర్హత కలిగిన కొత్త ఓటర్ల కోసం Form-6, ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపునకు ఖీశీతీఎ-7, వివరాల సవరణకు ఖీశీతీఎ-8 దరఖాస్తులను వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా ూూణణ (Absent, Shifted, Dead, Duplicate) కేటగిరీలకు చెందిన ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హత లేని పేర్లు జాబితాలో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ూఅశీఖశ్రీఎ, చీశీ-ఖ్యీజూజూఱఅస్త్ర కేసులను కూడా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించేందుకు జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌ను వినియోగించుకోవచ్చని తెలిపారు. సందేహాలు లేదా సమస్యలు ఉంటే Book a Call / NGSP portal ద్వారా లేదా కలెక్టర్ కార్యాలయం టోల్‌ఫ్రీ నంబర్ 18004253424 / 1950కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశం లో డియార్వో విజయలక్ష్మి , వరంగల్ ఆర్డీవో సుమ ,నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, బీజేపీ శివశంకర్,టీడీపీ కుసుమ శ్యామ్,ఎంఐఎజూ నాగవల్లి రజిని కాంత్,కాంగ్రెస్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్ నోట్

# ములుగు జిల్లా ఏటూర్ నాగారం లోని మీసేవ మరియు ఆధార్ సెంటర్ల తనిఖీలు

అక్రమ దందాలకు పాల్పడితే సహించబోము : తహశీల్దార్ జగదీశ్వర్




మన మీ వార్త ఆగస్టు 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఆధార్ సెంటర్లో అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు : ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ అధిక రుసుము వసూలు చేస్తే , సంబంధిత కేంద్రంపై సస్పెన్షన్‌తో పాటు జరిమానా (ఫైన్) కూడా విధించబడుతుంది.

రేట్ చార్ట్ ప్రకారమే రుసుము తీసుకోవాలి, దరఖాస్తు దారుణతో దురుసుగా ప్రవర్తించకూడదు ఎటునాగారం మండలంలోని ఆధార్ మరియు మీసేవ సెంటర్లను ఏటూరు నాగారం తహసిల్దార్ జగదీశ్వర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ లతో కలిసి తనిఖీ చేశారు.

ఇటీవల పలు పత్రికలలో మరియు న్యూస్ చానెల్స్ లో ప్రచురితమైన మీ సేవలో అధిక వసూళ్లు వార్త పైన ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్ మరియు మీసేవ సెంటర్లలో తనిఖీలు చేసి దరఖాస్తు దారుల నుండి అధిక రుసుము వసూలు చేయద్దు అని తీవ్రంగా ఆధార్ నిర్వాహకులను మరియు మీసేవ నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు.

మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి జుూణ గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు.

మీసేవ మరియు ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, UDID(సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పరకాల ఎమ్మెల్యే వినతి పత్రం ఎస్ఎఫ్ఐ

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్



పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ మరియు బాత్రూమ్స్ నిర్మించాలని అలాగే గేటు ముందు ఒక అటెండర్ ను నియమించాలని పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని పరకాల పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ మండల అధ్యక్షుడు కో గీల సాయి తేజ మండల ఉపాధ్యక్షుడు కొమ్ముల రాహుల్ శివ భరత్ సన్నీ మహేష్ సందీప్ జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ప్రజలకు మిలాద్ -ఉన్ - నబీ పర్వదిన శుభాకాంక్షలు...

మన మీ వార్త ఆగస్టు 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం ప్రతి ఒక్కరి జీవితంలో వెల్లివిరియాలి:- డిసిసి అధ్యక్షుడు అయూబ్



మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ప్రజలకు, ముస్లిం సోదరులకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మిలాద్ - ఉన్ - నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు... ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన కోరారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. కులమత సామరస్యం, శాంతి, పరస్పర గౌరవం కోసం ప్రవక్త మహమ్మద్ అందించిన సందేశాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని అయూబ్ గారు పేర్కొన్నారు.

మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ గారు ఆకాంక్షించారు....

## 27న టీజీఈజేఏసీ నిజామాబాద్ ఆధ్వర్యంలో ధర్నా

(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-




టీజీఈజేఏసీ నిజామాబాద్ ఆద్వర్యంలో ఆధ్వర్యంలో ధర్నాచౌక్ లో ఈనెల 27న ఆందోళన నిర్వహించనున్నట్లు టీజీఈజేసీ జిల్లా ఛైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని సంఘం కార్యక్రమంలో మాట్లాడారు. టీజీఈజేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..టీజీఈజేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉదయం పదిగంటలకు ధర్నా చౌక్‌లో ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. ఆరు పెండింగ్ డీఏలను విడుదల చేయాలని.. రెండో పీఆర్సీ అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ప్రతినెలా రూ. 2 వేల కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్ ను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం విధివిధానాలు అమలు చేసి తక్షణమే ఆరోగ్య సేవలు ప్రారంభించాలని కోరారు. ఇలా మొత్తంగా 64 అంశాలతో కూడిన ఉద్యోగుల డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోతున్న మహా ధర్నాకు అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ అవుట్?సోర్సింగ్? ఉద్యోగులందరూ హాజరుకావాలని కోరారు.

## పసుపుబోర్డు కార్యాలయంలో రైతులకు గవర్నర్ సన్మానం



మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిజామాబాద్ నగరంలోని పసుపుబోర్డు కార్యాలయాన్ని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా సందర్శించారు. జాతీయ, రాష్ట్ర గేయాలపన అనంతరం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**పసుపు రైతులతో భేటీ..**

ఈ సందర్భంగా పసుపు బోర్డు కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను గవర్నర్?కు జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి భవానీశ్రీ వివరించారు. అనంతరం పసుపు రైతుల సమక్షంలో 'సునహరీ మట్టి అభియాన్' గవర్నర్ శివ్? ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. అనంతరం ఆదర్శ రైతులను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ అర్వింద్?, ఎమ్మెల్యేలు ధన్?పాల్? సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, పసుపు బోర్డు ఛైర్మన్ పి.గంగారెడ్డి, సెక్రెటరీ ఎన్.భవానీశ్రీ, డిప్యూటీ డైరెక్టర్ ప్రత్యూష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


శివ్వంపేట మీ వార్త ప్రతినిధి ఆగస్టు (25):



శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల నర్సమ్మ మరణించడం జరిగింది.విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివ్వంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి గారి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి రూ .5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గుండు వేణు గోపాల్,గుండు అంజమ్మ వెంకటేష్,కుల్ల వెంకటేష్, కుల్ల సత్యం,జంగం భూమలింగ,కుల్ల నాగరాజు,కలకంటి నాగరాజు,బ్యాగరి యాదగిరి,గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్? కట్టిన ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా ఎలా పేరు మారుస్తారు..

(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కట్టించిన ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా ఎలా పేరు మారుస్తారని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్? గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలోని నాగారంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఆయన మంగళవారం పరిశీలించారు.

**నాగారంలో 396 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు..**

నాగారం ప్రాంతంలో డబుల్ ఇళ్లతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంక్, విద్యుత్, ఓపెన్ జిమ్, పార్కు స్థలం వంటి అన్ని మౌలిక వసతులు కల్పించామని బిగాల పేర్కొన్నారు. అయితే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి చేశామన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఇళ్ల పంపిణీ నిలిచిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్? సర్కారు వచ్చాక కేసీఆర్ నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా చిత్రీకరించడం సరికాదన్నారు. కాంగ్రెస్? సర్కారు నిర్లక్ష్యంతో ఇళ్లలో తలుపులు, కిటికీలు, దర్వాజాలు, ప్లంబింగ్, విద్యుత్ వైర్లు ధ్వంసమయ్యాయన్నారు. మరమ్మతులు చేయకుండానే ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారని విమర్శించారు.

ప్రస్తుతం ఇళ్లు నివాసయోగ్యం కాని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన చెందారు. వెంటనే నిధులు కేటాయించి ఇళ్లను నివాసయోగ్యంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, సిర్ప రాజు, మాజీ నుడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్యప్రకాశ్, సుజిత్, గాండ్ల లింగం, ప్యాట సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలు, హక్కులు సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే భూపతిరెడ్డి

(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-




బీసీల సమస్యలు, హక్కులు, సంక్షేమానికి కమిటీ ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. శాసనసభలో వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ (2026--27) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రాథమిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో.. తెలంగాణ శాసన పరిషత్ సమావేశ మందిరంలో శాసన మండలి (లెజిస్లేచర్) వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ సమావేశం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమం, వారి సమస్యలు, అభివృద్ధి, హక్కులు తదితర అంశాలపై చర్చించారు. బీసీలకు విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. రాష్ట్రంలోని వెనకబడిన వర్గాల అభివృద్ధికి ఈ కమిటీ ప్రత్యేకంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు, సలహాలు, సూచనలు అందించనుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు.

బీసీ సంక్షేమశాఖకు కేటాయించిన బడ్జెట్ నిధుల వినియోగం, రాష్ట్రంలోని బీసీ వర్గాల విద్యార్థుల విద్యా, వసతి గృహాల్లో వసతులు, అదేవిధంగా వారి సంక్షేమపథకాలు స్థితిగతులు తదితర అంశాలపై ఈ కమిటీ పర్యవేక్షణ ఉంటుందని.. అందులో భాగంగానే కమిటీ తొలి సమావేశాన్ని ఈరోజు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్, డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ ఛైర్మన్ మక్కన్ సింగ్ ఠాకూర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

### - గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా

(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్న అర్వింద్? ధర్మపురి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని తెలంగాణ గవర్నర్ శివ్? ప్రతాప్ శుక్లా అన్నారు. నగరంలో అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసిపిల్లల కుటుంబాలకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**చిన్నారుల వైద్యానికి..**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని గవర్నర్? అందజేశారు. నిరుపేద చిన్నారుల వైద్యానికి ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. 'వసుధైక కుటుంబం' స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. లబ్ధిదారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలతో అనుసంధానం చేయాలని ఫౌండేషన్‌కు సూచించారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు, ప్రజలు సమష్టిగా పనిచేస్తే అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరుతాయని అన్నారు. ఈ సందర్భంగా అర్వింద్? ధర్మపురి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ధర్మపురి అరవింద్‌ను గవర్నర్ అభినందించారు. ఎంపీ తన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను గవర్నర్?కు వివరించారు. పసిపిల్లల కుటుంబాలకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమానికి హాజరైనందుకు గవర్నర్?కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, రాకేశ్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనమహోత్సవం ఒకసామాజిక బాధ్యత జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

### - జర్నలిస్టులు, పిల్లలు, అధికారులతో కలిసి మొక్క నాటిన జిల్లా కలెక్టర్.

మన మీ వార్త ఆగస్టు25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అటవీశాఖ అధికారి బి.లావణ్య తో కలిసి ఈదులపూసపల్లి లేక్ వ్యూ నేచర్ పార్క్, చెరువు ప్రాంతంలో కలిసి మొక్క నాటి, నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి విస్తృతంగా మొక్కలు నాటడమే ఏకైక మార్గమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు ప్రతి శాఖకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా, వాటికి ట్రీ-గార్డులు ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా నీరు పోసి కాపాడే బాధ్యతను సంబంధిత అధికారులు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రహదారుల ఇరువైపులా నాటిన మొక్కల ఎదుగుదలను ఎప్పటికప్పుడు జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ప్రాంగణంలో లేదా పరిసరాల్లో కనీసం ఒక మొక్క నాటి, దానిని దత్తత తీసుకున్నట్లుగా సంరక్షించాలని ప్రజలను కోరారు.పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి శుభకార్యాల సందర్భంగా జ్ఞాపకంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. అడవుల విస్తీర్ణాన్ని పెంచడం, పచ్చదనాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని గ్రహించి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు.

జిల్లా లక్ష్యం 43. లక్షల 51 వేలు వివిధ విభాగాలకు చెందిన వారి వారి లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు,

అనంతరం నందనవనం పార్క్ ను సందర్శించి వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఫారెస్ట్ అధికారులకు సూచి,

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి ఏ. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వినోద్, ఎఫ్ ఆర్ ఓ సురేష్, మహబూబాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ జ్యోతి, మహబూబాబాద్ తాహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక కౌన్సిలర్, మీడియా ప్రతినిధులు, పాటశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30న ప్రగతి నగర్‌లో 'జిల్లా విద్యా సదస్సు':

### - సిపిఎం నేతల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

జవహర్ నగర్ ఆగస్టు 26: (వార్త ప్రతినిధి)



జవహర్ నగర్‌లో సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో 'జిల్లా విద్యా సదస్సు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి శివ నారాయణ మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా పరిధిలోని బాచుపల్లి మండలం ప్రగతి నగర్‌లో గల పుచ్చలపల్లి లీల సుందరయ్య ఫంక్షన్ హాల్ నందు ఆగస్టు 30 (30-08-2026) న జిల్లా విద్యా సదస్సును నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సదస్సుకు మేధావులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, కవులు, కార్మికులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కర్నే సురేందర్ మాట్లాడుతూ విద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం తన జీడీపీ లో 6 శాతం, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు అవసరమైన శాశ్వత భవనాలు, మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో నియంత్రణ లేని ఫీజుల దోపిడీని అరికట్టాలని మరియు ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎంఎల్ చంద్రా పుల్లారెడ్డి వర్గం జాతీయ కార్యదర్శి షేక్ షా వలి, సిపిఎం నగర నాయకులు నగేష్, సంధ్య, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టీ. కాలేశు, జావిద్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైద్య ఆరోగ్య సేవలపై అధికారుల తనిఖీలు -- ఏఆర్టీ సెంటర్ సందర్శన

మన వార్త మీ ఆగస్టు25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వాణిశ్రీ వనపర్తి, దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు, చిన్నమడూరు, పెద్దమడూరు, సింగరాజుపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రాలలో నిర్వహిస్తున్న మాతా శిశు కార్యక్రమాలు, టీకాల కార్యక్రమాలు, చీజణ కార్యక్రమాలు, ుదీ కార్యక్రమాలు, కాలానుగుణ వ్యాధుల నియంత్రణ చర్యలు మరియు మందుల నిల్వలను పరిశీలించి, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు నమోదు చేయాలని, 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ అసంక్రమిత వ్యాధుల (చీజణ) నివారణలో భాగంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రతి నెలా క్రమం తప్పకుండా మందులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదే విధంగా 0--15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందించాలని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (న్రూు) నిరోధక టీకాపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, కాలానుగుణ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.



ాూ= సెంటర్ సందర్శన

అనంతరం ఎయిడ్స్ కార్యక్రమం జాయింట్ డైరెక్టర్ డా. అనురాధ, జిల్లాలోని ాూ= సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ాూ= సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వాణిశ్రీ వనపర్తి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. శ్రావ్య, డా. సిద్ధార్థ, ఋూవీ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

41వ నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభం

అదే విధంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, జనగాం ఆధ్వర్యంలో జనగాం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 41వ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నేత్రదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేత్రదానం ద్వారా చూపును కోల్పోయిన వారికి దృష్టిని అందించే అవకాశం ఉన్నందున, నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్' కోసం యువత కృషి చేయాలి:

## - గవర్నర్ శివ్ ప్రతాష్ శుక్లా

(మన మీ వార్త న్యూస్) : ఆగష్టు 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-







నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావానికి యువత దూరంగా ఉండి, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, నవకల్పన, దేశసేవ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్?లో యువతకు నిర్వహించిన 'యాంటీ డ్రగ్ అవగాహన' గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో..

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' విస్తృత ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటోందని గవర్నర్ తెలిపారు. మాదకద్రవ్యాలపై చట్టపరమైన చర్యలతోపాటు యువతలో అవగాహన, చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం కూడా ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ఈగల్ కార్యక్రమంతోపాటు పోలీసుశాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా విద్యార్థులను చైతన్యవంతం చేయడం మంచి ప్రయత్నమన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మాదక, హానికర పదార్థాల లభ్యతను నియంత్రించడంతో పాటు చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

**యువతే దేశానికి బలం**

యువతలోని శక్తి, ప్రతిభ, కలలే దేశానికి అతిపెద్ద సంపద. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బలి చేయొద్దు అని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. స్వామి వివేకానంద పిలుపైన 'లేచి నిలబడండి.. మేల్కొనండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి' అనే సందేశాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. లోహంలాంటి కండరాలు, ఉక్కులాంటి నరాలు, వజ్రంలాంటి సంకల్పం కలిగిన యువత దేశానికి అవసరమన్నారు. అటువంటి అంకితభావం కలిగిన కొద్దిమంది యువకులు కూడా దేశంలో, ప్రపంచంలో గొప్ప మార్పు తీసుకురాగలరని పేర్కొన్నారు. ఆసక్తి, క్షణిక ఆకర్షణ కారణంగా యువత జీవితం తప్పుదారి పట్టే అవకాశం ఉందని గవర్నర్ హెచ్చరించారు. ప్రతి యువకుడు విచక్షణ, ఆత్మనియంత్రణను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలని సూచించారు. మిత్రుల్లో ఎవరైనా నషా వైపు వెళ్తున్నట్లు గుర్తిస్తే వారిని ఒంటరిగా వదిలేయకుండా మార్గదర్శనంతో సరైన దారిలోకి తీసుకురావాలన్నారు.

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్ర**

పిల్లలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం సంభాషిస్తూ నమ్మకం, ఆప్యాయతతో వ్యవహరించాలని గవర్నర్ సూచించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా తాను పనిచేసిన సమయంలో నషా వ్యతిరేక కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని స్వయంగా చూశానని తెలిపారు. యువత, కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజం కలసికట్టుగా పనిచేస్తే సామాజిక సమస్యలను సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. తెలంగాణలోనూ 'నషాముక్త్? భారత్ జన ఆందోళన్'లో భాగంగా జూన్ 19న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో సీఎం, మంత్రివర్గ సభ్యుల సమక్షంలో విద్యార్థులతో నషాముక్త జీవితం కోసం ప్రతిజ్ఞ చేయించిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు.

**నిజామాబాద్‌ను మరింత అభివృద్ధి చెందాలి**

నిజామాబాద్ గొప్ప చరిత్ర, సంస్కృతి, సాహిత్య వారసత్వానికి ప్రతీక అని గవర్నర్ అన్నారు. నిజామాబాద్ వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, సమగ్ర అభివృద్ధి రంగాల్లో మరింత ముందుకు సాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. ప్రతి పాఠశాల సురక్షితంగా.. ప్రతి యువత చైతన్యవంతంగా.. ప్రతి కుటుంబం నషా దుష్ప్రభావాల నుంచి రక్షితంగా ఉండేలా సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన యువతే బలమైన సమాజాన్ని నిర్మిస్తుందని, బలమైన సమాజమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. నషాముక్త తెలంగాణ.. నశాముక్త భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**నషాతో సర్వం వినాశనమే..: ఎంపీ అర్వింద్?**

నషాతో సర్వం వినాశనమేనని ఎంపీ అర్వింద్? అన్నారు. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. నిజామాబాద్? కమిషనరేట్? పరిధిలో పోలీసులు నషా ముక్త్? భారత్? కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో ఉండాలని.. చదువుకోవాలని.. తల్లిదండ్రుల ఆశయాలకు నిలబెట్టాలన్నారు. డ్రగ్స్? మత్తులో ఉన్నవారిని అలాగే వదిలేయవద్దని.. వారిని ఈ మత్తు నుంచే దూరం చేసేందుకు సమాజం కృషి చేయాలని సూచించారు. భారతదేశం అభివృద్ధి యువత మీదే ఆధారపడి ఉందన్నారు.

అంతకుముందు రాష్ట్ర గవర్నర్ శివ? ప్రతాప్ శుక్లా లక్ష మంది సంతకాలు చేసిన యాంటీ డ్రగ్ అవేర్? నెస్? ఫ్లెక్సీని ఆవిష్కరించారు. విద్యార్థులు, యువకులతో నషా ముక్త్ ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ కింద నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు గవర్నర్ మెమెంటోలు అందించి అభినందించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు హాజరయ్యారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, నగర మేయర్ ఉమారాణి, అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్య నారాయణ గుప్తా,ఆర్మూర్ ఎమ్మెల్యే పి. రాకేష్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పాల్గొన్నారు.

# ఇంటింటికీ నల్లా.. ప్రజల ఇబ్బందులకు చెక్!

- 23వ వార్డులో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు
- ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్...ప్రజల హర్షం
- ఏళ్ల తరబడి నీటి కోసం ఎదురుచూపులకు తెర
- కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్‌కు వార్డు ప్రజల అభినందనలు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగష్టు 25 మీ వార్త













వనపర్తి జిల్లా : నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న 23వ వార్డు ప్రజలకు ఉపశమనం లభించింది. వార్డులోని ప్రతి ఇంటికీ అందుబాటులో నల్లా కనెక్షన్ కల్పించాలనే లక్ష్యంతో కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా వార్డులో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి, ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించేలా చర్యలు చేపట్టారు.దూరం నుంచి నీరు మోసే కష్టాలకు ముగింపు,ఇప్పటివరకు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని మోసుకురావాల్సి రావడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. కొత్త పైప్‌లైన్ ఏర్పాటుతో ఈ సమస్యకు పరిష్కారం లభించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిముందుకే నల్లా కనెక్షన్,వార్డులోని ప్రతి ఇంటి ముందు గుంతలు తీయించి పైప్‌లైన్ ఏర్పాటు చేసి నల్లా కనెక్షన్లు అందుబాటులోకి తీసుకురావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నల్లా కనెక్షన్ తమ ఇంటి ముందుకు రావడం ఆనందంగా ఉందని పలువురు వార్డు ప్రజలు పేర్కొన్నారు.కౌన్సిలర్‌కు ఘన సన్మానం, తమ నీటి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్‌ను వార్డు ప్రజలు ఘనంగా సన్మానించి అభినందించారు. సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల మౌలిక అవసరాలపై దృష్టి,వార్డు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరించడం తనకు సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నల్లా కనెక్షన్లు అందుబాటులోకి రావడంతో 23వ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...

# వరంగల్ జిల్లా:ఈ నెల 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

మన మీ వార్త ఆగస్టు25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



27 న నిర్వహించ నున్న సమావేశాల్లో సంబంధిత దీూాలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను ప్రజల సమక్షంలో చదివి వినిపించడం తో పాటు ఓటర్ల పేర్లు ,వివరాలు పరిశీలించేందుకు అవకాశం కల్పిస్తున్నారు.

అర్హత కలిగిన పౌరులు తమ పేర్లను నమోదు కోసం ఖీశీతీఎ-6, ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపునకు లేదా అభ్యంతరాలకు ఖీశీతీఎ-7, ఓటరు వివరాల సవరణ/సమీక్షరణ కోసం ఖీశీతీఎ-8 దరఖాస్తులను వినియోగించుకోవచ్చని తెలిపారు.

ప్రత్యేకంగా ాూణణ (ూఎంవత్, ాష్ట్రఅట్వం, ఐమ్మం, ఐబజూశ్రీఅఝ్వ) అనగా చనిపోయిన ,రెండు చోట్ల నమోదు అయిన,బదిలీ అయిన,ఆచూకీ దొరకని,ఓటర్ల జాబితాను,కూడా ఆ రోజు గ్రామసభ లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచి,అందులో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత ఆధారాలతో సవరణకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

అలాగే ాూఅశీఝశ్రీఎ, చీశీ-మీఝజూజూఅఅస్త్ర కేసుల జాబితాలో ఓటర్ల నోటీసుకు జారీ ప్రక్రియ మొదలై నందున సంబంధిత ఓటర్లు విచారణకు వచ్చిన సమయం మరియు ప్రదేశంలో హాజరు కావాలన్నారు. విచారణ కంటే ముందుగానే ఓటర్లు సంబంధిత ఎశ్రీశీ ద్వారా నోటీసులు అందుకుంటారన్నారు. అనామాలి మరియు నో మ్యాపింగ్ కేసుల జాబితా ,ాూణణ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కు అందుబాటులో ఉంచి ూ×= ప్రక్రియలో పారదర్శకతను కొనసాగించనున్నారు.

ూ×= ప్రక్రియలో నిర్ధారిత రోజున ాజు=ూ/జు=ూ ల వద్ద హాజరై అందించవచ్చు,

లేదా ఐశీవతీం.వఎఱ.స్త్రశీఇ.ఱఅ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో కూడా సంబంధిత ధ్రువ పత్రాలు అప్లోడ్ చేయవచ్చునని పేర్కొన్నారు.

ఓటర్లకు విజ్ఞప్తి ప్రజలు తమ పేరు చిరునామా మరియు ఇతర వివరాలు ఓటరు జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో చూసుకోవాలని విజ్ఞపి చేస్తున్నాము.

పేరు నమోదు కాలేదని,లేదా వివరాలలో తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే సంబధిత ఫారం 6/7/8 ద్వారా దరఖాస్తు చేసుకుని సవరణకు ఇవ్వబడిన అవకాశం వినియోగించుకోవాలని ప్రజలను జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో సందేహాలు లేదా సమస్యలు ఉంటే దీశీని ఖ ఝశ్రీశ్రీ / చీ+ుూ జూశీఞ్ఝశ్రీ ద్వారా లేదా కలెక్టర్ కార్యాలయం టోల్‌ఫ్రీ నంబర్ 18004253424 / 1950కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశం లో డియార్వో విజయలక్ష్మి , వరంగల్ ఆర్డీవో సుమ ,నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి,

బీజేపీ శివశంకర్,టీడీపీ కుసుమ శ్యామ్,ఎంతీఎజూ నాగవల్లి రజిని కాంత్,కాంగ్రెస్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.


# 7 నుంచి అసెంబ్లీ

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల సమయంలో ఈ సమావేశాలు నిర్వహించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తొలి రోజు సమావేశం అనంతరం స్పీకర్ నేతృత్వంలో జరిగే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీలో ఉభయ సభలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం పలు కీలక బిల్లులు, విధానపరమైన నిర్ణయాలను సభ ముందు ఉంచే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, ప్రజా సమస్యలు, హామీల అమలు, భూముల వివాదంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్న రిజిస్ట్రేషన్ల చట్టంలోని వివాదాస్పద 22 ఏ నిషేధిత భూముల అంశంపై చర్చ జరుగుతుందా అని ఆసక్తి నెలకొంది. రైతులకు ప్రాజెక్టుల నుంచి సాగునీటిని సకాలంలో విడుదల చేయకపోవడం, కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేసినవి ఆరోపణలేనని నిలదీసేందుకు కేటీఆర్, హరీష్ రావు టీం ప్లాన్ చేయనుంది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, పాలిటెక్నిక్ కాలేజీల సమస్యలు, సభలో నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల విదేశాలకు వెళ్లగా యూకే పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, అమెరికా పర్యటనకు మాత్రం కొర్రీలు పెట్టడాన్ని తప్పుపట్టారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. విద్య, క్రీడా రంగాలకు సంబంధించి పెట్టుబడులు, అంతర్జాతీయ సహకారం ఆకర్షించడమే లక్ష్యంగా విదేశీ పర్యటన కోసం విదేశాంగ శాఖకు ముందే పూర్తి వివరాలు సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చినప్పటికీ, దురదృష్టవశాత్తూ అమెరికా పర్యటనకు మాత్రం నిరాకరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలు, రోడ్ షోలకు సులభంగా అనుమతులు ఇచ్చి, తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. "కేంద్రం భౌతికంగా నన్ను అడ్డుకోగలదు, కానీ నా ఆలోచనలను, తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షలను కాదనలేదు" అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తన వ్యక్తిగత అవమానం కాదని, 4 కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర వైఖరిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు తీవ్రంగా ఖండించారని గుర్తుచేశారు.రైజింగ్ తెలంగాణ 2047 ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా పెట్టుకుంటే, కేంద్రంలోని బీజేపీ నేతలు విచక్షణ మరిచిపోయి ఈ అధికారిక పర్యటనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ విభేదాలు ఎలా ఉన్నా, రెండు ప్రభుత్వాలు మరియు ప్రజాప్రతినిధుల మధ్య ఫెడరల్ సత్సంబంధాలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# ప్రజా విశ్వాసమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు పునాది..

**క్షేత్రస్థాయిలో పోలీసింగ్ బలోపేతమే లక్ష్యం:**

**ఎస్పీ డా. శబరీష్,**





మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కిట్‌లను, రికార్డులను, వివిధ గదులను, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. రిసెప్షన్‌ను సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు, స్టేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందితో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి విధి నిర్వహణ, ఎదురవుతున్న డ్యూటీ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనతో స్వేచ్ఛగా పంచుకోవచ్చని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిబ్బందికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా రొటీన్ హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన రికార్డులు, అఆ ఈతిశ్రీవబ (అజీబవ ఆతిజీతీతివబ), దర్యాప్తు పత్రాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల పెండెన్సీ, రికార్డుల నిర్వహణ, అఱఔొలో వివరాల నమోదు, అప్‌డేషన్ తదితర అంశాలను సమీక్షించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలి



**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ జిల్లా, ఆగస్టు 25** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను రక్షించాలాని, ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా మొక్కలు నాటి పెంచడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు.వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత,గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ గార్లు పాల్గొని మొక్కలు నాటారు అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందన్నారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు.సకాలంలో వర్షాలు కురవకపోవడానికి సరైన వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు. వృక్షాలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లు అత్యంత అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి కోరారు. మొక్కలను నాటడం తో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లను నరకకుండా కాపాడాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.వృక్ష సంపదతోనే పర్యావరణ సమతుల్యతభద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్ మాట్లాడుతూ వృక్ష సంపద సమృద్ధిగా ఉంటే వాతావరణ మార్పుల ప్రభావం తగ్గి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఎస్పీ ఎంఆర్పీఎస్ నూతన మండల కమిటీల ఎన్నిక



**హోళగుంద :** మండల కేంద్రంలో మంగళవారం ఎంఎస్పీ ఎంఆర్పీఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా ఎంఎస్పీ ఎంఆర్పీఎస్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు,హోళగుంద మండల ఇంచార్జ్ ఆస్పరి పెద్ద సంజప్ప హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ దేశంలో ఏ కుల సంఘానికి దక్కని గౌరవాన్ని మాదిగలతో పాటు అణగారిన వర్గాలకు తీసుకువచ్చారని అన్నారు.1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన ఎంఆర్పీఎస్ ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు విస్తరించి సామాజిక న్యాయం కోసం పోరాడుతోందన్నారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వికలాంగుల సంక్షేమం, ఆరోగ్యశ్రీ,నిరుపేదలకు బియ్యం,ఎస్సీ,ఎస్టీ,బీసీ ఉద్యోగ ప్రమోషన్లు,వివిధ సంక్షేమ పథకాల కోసం జరిగిన పోరాటాల్లో మందకృష్ణ మాదిగ కృషి కీలకమని పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్,మహాత్మా జ్యోతిరావు పూలే,కాన్షీరాం ఆశయాల సాధన కోసం మాదిగలు,ఉపకులాలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.అనంతరం ఎంఎస్పీ నూతన మండల కమిటీ మండల అధ్యక్షుడిగా చిన్నహ్యాట దేవప్ప రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల అధికార ప్రతినిధిగా నాగరకన్వి వెంకటేష్ మాదిగ ఏకగ్రీవం ఎన్నుకున్నారు.మరియు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎస్. కెంచప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల అధికార ప్రతినిధిగా తప్పెట మల్లికార్జున మాదిగ ఏకగ్రీవం ఎన్నుకున్నారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హెబ్బటం పక్కిరప్ప,జిల్లా సీనియర్ నాయకులు బి. మల్లికార్జున,ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు పంచగుండిగ వెంకటేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్,సమ్మతగేరి తిక్కప్ప, కోకిలతోట గోవర్ధన్,లక్ష్మీకాంత్,డి. వెంకటేష్,మృత్యుంజయ,సినిమా మంగన్న, ముత్తయ్య, వరాల మల్లి,లింగంపల్లి శేషగిరి,తప్పెట మల్లికార్జున,నాగరాజ్,పల్లి ఈరన్న, చిన్నహ్యాట మల్లికార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆళ్ళగడ్డ హైవే దగ్గర బస్సు బోల్తా, 10 మందికి గాయాలు



**ఆళ్లగడ్డ :** మంగళవారం ఆళ్లగడ్డ నుండి ప్రొద్దటూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఆళ్లగడ్డ హైవే కింద ఉన్న సర్వీస్ రోడ్డు వద్ద అదుపుతప్పి పక్కకు ఒరిగింది , దీంతో ఒక్కసారిగా బస్సులో ఉన్నవారంతా బయందోళన చెందారు. పక్కనున్న వారంతా కలిసి కలిసి బస్సులో ఉన్న వారిని క్షేమంగా బయటికి తీసుకొచ్చారు ?గాయపడ్డా వారిని అంబులెన్సు ద్వారా ఆసుపత్రికి తరలించారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

- శ్రీనివాసపురంలో ఘనంగా పండుగ ముగింపు వేడుకలు
- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ
- ఆటపాటలతో మార్మోగిన శ్రీనివాసపురం
- చిన్నా పెద్దా తేడా లేకుండా ఒక్కటైన వార్డువాసులు





**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో ఆగష్టు 25 మీ వార్త**

వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపురంలో పోచమ్మ బోనాల పండుగ ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వార్డుకు చెందిన మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ,మహిళలు సంప్రదాయబద్ధంగా అలంకరించుకున్న బోనాలను నెత్తిన ఎత్తుకుని పోచమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకుని గ్రామం, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఆటపాటలతో సందడే సందడి,బోనాల వేడుక సందర్భంగా శ్రీనివాసపురం వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత ఆటపాటలతో సందడి చేస్తూ అమ్మవారిని కీర్తించారు.











డప్పుల మోత, భక్తుల నృత్యాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.ఐక్యతకు ప్రతీకగా బోనాల పండుగ ,చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా వార్డులోని ప్రజలంతా ఒకే వేదికపైకి వచ్చి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రేమ, ఆప్యాయతలతో అందరూ కలిసి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత ఉత్సాహంగా పాల్గొనగా..

మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బోనాల వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.సంప్రదాయాలు.. సంస్కృతికి ప్రతిబింబం,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పోచమ్మ బోనాల పండుగను శ్రీనివాసపురం ప్రజలు ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. పండుగ ముగింపు సందర్భంగా వార్డులో ఎక్కడ చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో రాజకీయ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు యువకులు గ్రామ ప్రజలు మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు....

# కొండాకు రేవంత్ షాక్...





**వరంగల్ :** మంత్రి కొండా సురేఖకు సంబంధించిన రాష్ట్రంలో పరిణామాలు తీవ్ర ఆసక్తిని రేపుతున్నాయి. కొండా సురేఖకు చెందిన పర్యావరణ, అటవీ శాఖలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అధికారుల డిప్యూటేషన్లను ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలుస్తోంది. వారు పీసీసీఎఫ్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ నిర్ణయం మంత్రి కొండా సురేఖకు ముందస్తు సమాచారం లేకుండానే జరిగిందన్న ప్రచారం ఇప్పుడు సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే మంత్రి కొండా సురేఖ వివాదం.. అటు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నవేళ.. మరో ఘటన జరిగింది. రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు సంబంధించిన శాఖలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అటవీ శాఖలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న పలువురు అధికారులు, ఉన్నతాధికారుల డిప్యూటేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే మంత్రి కొండా సురేఖకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ నిర్ణయం జరిగిందన్న ప్రచారం ఇప్పుడు ప్రభుత్వ వర్గాల్లో చర్చకు దారితీసింది.డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అధికారులు వెంటనే పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్) కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం వెనుక పరిపాలనా కారణాలే ఉన్నాయా లేక ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో దీనికి ఏమైనా సంబంధం ఉందా అనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో మొదలైంది.అటవీ శాఖలో వివిధ బాధ్యతల్లో డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న పలువురు ఐఎఫ్ఎస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారుల డిప్యూటేషన్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఆయా శాఖకు సంబంధించిన కీలక పరిపాలనా నిర్ణయాలు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ఆనవాయితీగా ఉంటుంది. అయితే.. తాజాగా అధికారుల డిప్యూటేషన్ రద్దు వ్యవహారంలో మంత్రి కొండా సురేఖకు ముందుగా సమాచారం ఇవ్వలేదన్న ప్రచారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.అయితే అటవీ శాఖలో అధికారుల డిప్యూటేషన్లను ఎందుకు రద్దు చేశారు.. ఏయే అధికారులను వెనక్కి పంపిస్తున్నారు.. అటవీ శాఖలో తదుపరి ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి అనే అంశాలపై అధికార వర్గాల్లో ముమ్మరంగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ నిర్ణయాన్ని పరిపాలనా చర్యల్లో భాగంగానే తీసుకున్నదా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.మరోవైపు.. తన విదేశీ పర్యటన తర్వాత తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితకు సంబంధించిన వివాదంపైస్పందించారు. ఈ వ్యవహారం కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత అంశాలపై తాను బహిరంగంగా మాట్లాడబోనని పేర్కొన్నారు. అధిష్ఠానం లేదా క్రమశిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.ఒకవైపు కొండా సురేఖ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన కొనసాగుతుండగా..మరోవైపు ఆమె నిర్వహిస్తున్న అటవీ శాఖలో డిప్యూటేషన్లు రద్దు కావడం రాజకీయంగా తీవ్ర ఆసక్తిని పెంచింది. ఈ రెండు పరిణామాలు ఒకే సమయంలో చోటుచేసుకోవడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో దీనిపై విస్తృత చర్చ జరుగుతోంది. అయితే డిప్యూటేషన్ల రద్దు నిర్ణయాన్ని కొండా సురేఖ వ్యవహారంతో ముడిపెట్టడానికి అధికారికంగా ఎలాంటి ఆధారాలు కనిపించడం లేదు. పరిపాలనా అవసరాల నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# ఇండో-అమెరికా వాణిజ్య బలోపేతానికి..

**హైదరాబాద్ :** భారత్‌కు అమెరికా రాయబారి సెర్గియో గోర్, ఆ దేశ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఇక్కడి చారిత్రక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఉన్నతస్థాయి బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం, పారిశ్రామిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా ఈ మీటింగ్ జరిగినట్టు మంగళవారం విడుదలైన ఓ ప్రకటన పేర్కొన్నది. ఇక అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ విందు సమావేశంలో రక్షణ రంగ తయారీ, సెమీకండక్టర్స్, ఫార్మాస్యూటికల్స్, టెక్నాలజీ తదితర రంగాలకు చెందిన కంపెనీల కీలక ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల్లో ప్రపంచ శ్రేణి వ్యాపార పెట్టుబడులకు వ్యూహాత్మక ద్వైపాక్షిక విధానంపై చర్చ జరిగింది. 'అమెరికా, భారత్‌లు చాలా కాలం నుంచి వ్యూహాత్మకంగా కలిసి పని చేస్తున్నాయి. నేడు రక్షణ, సాంకేతికత, లైఫ్ సైన్సెస్, అంతరిక్ష రంగాల్లో బలమైన సహకారం నడుస్తున్నది. ఇది దీర్ఘకాలిక వ్యాపార భాగస్వామ్యాల పునాదిపై నిర్మితమైంది. ఈ భాగస్వామ్యాలకు మీలాంటి ఎందరో తమ డీల్స్ ద్వారా దోహదం చేశారు' అని గోర్ అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన వ్యాపార, పారిశ్రామికవేత్తలు ట్రస్ట్ ఇనీషియేటివ్, పాక్స్ సిలికా, యూఎస్-ఇండియా కాంపాక్ట్, యూఎస్-ఇండియా వ్యూహాత్మక మినరల్ రికవరీ ఇనిషియేటివ్‌లను సద్వినియోగం



చేసుకోవాలని గోర్ పిలుపునిచ్చారు.



## రవితేజ, దిల్‌రాజుల మూవీ #SVn64 త్వరలో టైటిల్ అనౌన్స్‌మెంట్

'ఇరుముడి' సంచలన బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్న మాస్ మహారాజా రవితేజ, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు సిద్ధమయ్యారు. దర్శకుడు హసిత్ గోలితో కలిసి రవితేజ ఓ హార్డ్‌కోర్ ఎంటర్‌టైనర్ చేయనున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవితేజ, హసిత్ గోలి, ఎస్వీసీ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. తన ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో కమర్షియల్ ఎంటర్‌టైనర్లను రవితేజ మరో స్థాయికి తీసుకెళ్తే.. వైవిధ్యమైన కథలు, హ్యూమర్ తో హసిత్ గోలి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న సినిమా అంచనాలు పెంచింది. తాజాగా సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. చూఎఅ64 సంక్రాంతి కానుకగా 2027 జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. దీంతో వచ్చే సంక్రాంతికి రవితేజ నుంచి ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను అలరించనుంది.హసిత్ గోలి రూపొందించనున్న ఈ కామెడీ డ్రివెన్ కాన్సెప్ట్‌లో రవితేజ సరికొత్తగా కనిపించబోతున్నారు.

# ఘనంగా "చిరంజీవి" మూవీ ప్రీ రిలీజ్



కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటిస్తున్న సినిమా "చిరంజీవి". ఈ చిత్రంలో ఈశ్వరి రావు, తనికెళ్ల భరణి, శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను కికు ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. శుభ సాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. "చిరంజీవి" సినిమా ఈ నెల 28న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ యష్ మిట్టల్ మాట్లాడుతూ - మా కికు "చిరంజీవి" సినిమా సరికొత్త కంటెంట్ తో మీ ముందుకు రాబోతోంది. ఈ నెల 28న థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు కొరియోగ్రాఫర్ గోవింద్ మాట్లాడుతూ - ఈ సినిమా నాకొక పెద్ద అవకాశంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో డిఫరెంట్ కాన్సెప్ట్ తో సాంగ్ కొరియోగ్రాఫ్ చేశాం. సినిమా ఒక యూనిక్ కాన్సెప్ట్ తో మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు. డీవోపీ రామకృష్ణ మాట్లాడుతూ - కికు "చిరంజీవి" సినిమాను ప్రేక్షకులు సీట్ ఎడ్జ్ లో కూర్చుని చూస్తారు. అంత థ్రిల్లింగ్ గా సినిమా మొత్తం ఉంటుంది. ఈ చిత్రానికి మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు. యాక్టర్ గిరీష్ మాట్లాడుతూ - ఈ సినిమా ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి ఫ్రేమ్ వరకు మిమ్మల్ని ఎంగేజ్ చేస్తుంది. ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అన్నట్లు సినిమా తీసి చూడు అని చెప్పాలి. ఈ సినిమా కోసం కికు చాలా కష్టపడ్డాడు. ఆయన కష్టానికి ఫలితంగా మంచి విజయం దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు. యాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ - ఈ నెల 28న మా సినిమా రిలీజ్ కు వస్తోంది. తెలుగు ఆడియెన్స్ తెలుగు సినిమాలను చూసేందుకు ప్రాధాన్యత ఇస్తారని భావిస్తున్నా. ఈ చిత్రానికి కికు అన్నీ తానై చూసుకున్నాడు. కొత్తదనం నిండిన సినిమాగా కికు "చిరంజీవి" మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు. ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ మాట్లాడుతూ - ఈ సినిమా మొదటి నుంచి చివరి వరకు ఒక్క నిమిషం కూడా మీరు చూపు తిప్పుకోకుండా ఎంగేజ్ చేసేలా ఉంటుంది. కికు, దీప్తి, డైరెక్టర్ శుభ గారు మొదటి నుంచి సినిమాను నమ్మారు. సినిమా కోసం కష్టపడుతున్నారు. ఇప్పటికీ అదే నమ్మకంతో ప్రమోషన్స్ చేస్తున్నారు. వాళ్ల నమ్మకం థియేటర్స్ లో నిజం కావాలి. ఈ సినిమా మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. జుబేదా అలీ మాట్లాడుతూ - ఈ సినిమా ట్రైలర్ చూసినప్పుడు కికులో ఒక హీరోతో పాటు ఒక విలన్, ఒక కమెడియన్ కనిపించారు. ఈ చిత్ర కథ ఎలా ఉంటుందో నాకు తెలియదు గానీ ట్రైలర్ తో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. ఈ సినిమా కోసం హీరో కికు, ప్రొడ్యూసర్ దీప్తి చాలా కష్టపడ్డారు. వాళ్లకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలి. అన్నారు. యాక్టర్ శ్రీకాంత్ అయ్యంగార్ మాట్లాడుతూ - చిన్న సినిమాను ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేయాలి. ఓటీటీలో కాకుండా థియేటర్స్ లో ఈ సినిమాను చూడమని కోరుతున్నా. కికు, దీప్తి ఈ చిత్రాన్ని ఇష్టపడి కష్టపడి చేశారు. ఇలాంటి వాళ్లను సపోర్ట్ చేస్తే మరిన్ని మంచి చిత్రాలు చేస్తారు. అన్నారు. ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ - ఇటీవల థియేటర్స్ కు ప్రేక్షకులు బాగా వస్తున్నారు. చిన్న చిత్రాలు ఆదరణ పొందుతున్నాయి. కికు, దీప్తి ఎన్నో అడ్డంకులు దాటుకుని తమ సినిమాను రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను కూడా మీరు సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ శుభ సాయి వెంకట్ మాట్లాడుతూ - మా సినిమాకు వచ్చిన ఇబ్బందులు సాల్వ్ అయ్యేలా ప్రొడ్యూసర్ కౌన్సిల్ తరుపున మా ప్రసన్న గారు సహకారం అందించారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ కథలో ఒక డేరింగ్ రిస్కీ ఎలిమెంట్ ఉంది. అది ట్రైలర్ లో చూపించలేదు. అలాంటి రిస్కీ పాయింట్ ను నమ్మి మా ప్రొడ్యూసర్స్ సినిమా చేశారు. కథను నమ్మి నిలబడ్డారు. వారి కోసం మా మూవీ హిట్ కావాలి. ఈ నెల 28న మీరు ఇచ్చే రెస్పాన్స్ కోసం వెయిట్ చేస్తున్నాం. అన్నారు. ప్రొడ్యూసర్ దీప్తి నడిమింటి మాట్లాడుతూ - ఒక మంచి సినిమా చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. సినిమా కంటెంట్ మీద నమ్మకంతో ఈ నెల 28న ధైర్యంగా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం. మీరు థియేటర్స్ కు రండి ఎక్కడా డిజప్పాయింట్ అవరు. ప్రొడ్యూసర్స్ గా నా గ్యారెంటీ అది. ఈ సినిమాలో హీరోయిన్ రోల్ కు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆమె మా మూవీ ప్రమోషన్స్ కి రాకపోవడం బాధాకరం. ప్రొడ్యూసర్ కౌన్సిల్ నుంచి మాకు సహకారం అందించిన ప్రసన్నకుమార్ గారికి, సినిమా మేకింగ్ టైమ్ లో సపోర్ట్ చేసిన ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు. హీరో కికు యనమల మాట్లాడుతూ - మా సినిమా ఈవెంట్ కోసం టైమ్ కేటాయించి మా కోసం వచ్చిన అతిథులకు థ్యాంక్స్ చెబుతున్నాం. మా చిత్రంలో అవకాశాన్ని ముఖ్యమని భావించి పనిచేసి ఇప్పుడు ప్రమోషన్స్ కు కూడా రాని వాళ్లను చూస్తుంటే బాధగా ఉంది. మా సినిమా ప్రమోషన్ ను ఏపీలోని పలు ప్రాంతాల్లో చేశాను. అక్కడ రెస్పాన్స్ చాలా బాగా వచ్చింది. హైదరాబాద్ లో ఒక కాలేజ్ వాళ్లు మాత్రం ఈవెంట్ కు పర్మిషన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. దాంతో మాకు సమయం వృథా అయ్యింది. కొన్ని థియేటర్స్ లో మా సినిమా ఫ్లెక్సీలను తీసేసి మరో పెద్ద సినిమా ఫ్లెక్సీలు పెడుతున్నారు. అది డబ్బింగ్ మూవీ. ఆ సినిమాకు ప్రాధాన్యత ఇవ్వండి తప్పు లేదు కానీ మన స్ట్రైట్ తెలుగు సినిమాను ఎందుకు సపోర్ట్ చేయరు అని అడుగుతున్నా. మన సినిమాలకు పక్క రాష్ట్రాల్లో ప్రాధాన్యత ఇవ్వరు, సపోర్ట్ చేయరు. ఇక్కడ తెలుగులో కూడా తెలుగు సినిమాకు సహకరించకుంటే ఎలా. ఎవరు సపోర్ట్ చేయకున్నా మేము భయపడము. మా కంటెంట్ మీద నమ్మకం ఉంది. తమ సినిమాల మీద నమ్మకం ఉన్న కొత్త వాళ్లు ఎవరైనా భయపడకుండా ఇండస్ట్రీకి రండి. మీ కంటెంట్ మిమ్మల్ని నిలబెడుతున్నా. ప్రసన్న గారు, ఛోటా కె ప్రసాద్ లాంటి వాళ్లు మా సినిమాకు ఎంతో సహకారం అందించారు.

# "ఇడుపు కాయితం" మూవీ నుంచి 'శ్రీలత సాంగ్' ప్రోమో రిలీజ్



ప్రముఖ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తమ బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై ప్రియదర్శి హీరోగా నిర్మిస్తున్న సినిమా "ఇడుపు కాయితం". ఈ సినిమాలో తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్ గా నటిస్తోంది. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్ టైనింగ్ డ్రామాగా "ఇడుపు కాయితం" సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందిస్తున్నారు.

ఈ రోజు హీరో ప్రియదర్శి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయనకు బర్త్ డే విశెస్ తెలియజేస్తూ "ఇడుపు కాయితం" సినిమా నుంచి 'శ్రీలత సాంగ్..' ప్రోమో రిలీజ్ చేశారు. కొత్తగా పెళ్లయిన జంట శ్రీలత, శ్రీనివాస్ మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ గా ఈ పాటను చిత్రీకరించారు. ఈ సాంగ్ ప్రోమో ఎలా ఉందో చూస్తే - 'ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, శ్రీలత శ్రీలత శ్రీలత ఈ శ్రీనివాసుడే నీ జత' అని ఆకట్టుకునేలా సాగుతుంది. త్వరలో ఈ పాట ఫుల్ వెర్షన్ రిలీజ్ చేయనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మంచి మెలొడీ ట్యూన్ తో ఈ పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు.

"ఇడుపు కాయితం" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

నటీనటులు - ప్రియదర్శి, నాగదుర్గ, శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), సుజాత (జోర్దార్), చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చరవి, బిత్తిరి సత్తి, అభయ్ బేతిగంటి, మైమ్ మధు, తదితరులు



# "ఫాదర్" సినిమా టీజర్ రిలీజ్

డార్లింగ్ కృష్ణ, ప్రకాష్ రాజ్, అమృత అయ్యంగార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఫాదర్". ఈ చిత్రాన్ని ఆర్ సి స్టూడియోస్ బ్యానర్ పై ఆర్ చంద్రు, యమున చంద్రశేఖర్, ఆనంద్ పండిట్ నిర్మిస్తున్నారు. రాజమోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఫాదర్, సన్ బాండింగ్ నేపథ్యంగా సాగే ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా కథతో తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ పాన్ ఇండియా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "ఫాదర్" సినిమా టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. "ఫాదర్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే - తండ్రి( ప్రకాష్ రాజ్ )ని దేవుడిలా కొలిచే కొడుకు కృష్ణ (డార్లింగ్ కృష్ణ). మళ్లీ జన్మంటూ ఉంటే కృష్ణకు తండ్రిగా పుట్టాలని కోరుకునేంత ప్రేమను గుండెల నిండా నింపుకుంటాడు తండ్రి. అంతగా ప్రేమించిన కొడుకును వదిలి తండ్రి దూరంగా వెళ్లిపోవాలనుకుంటాడు. ఈ ఎడబాటుకు కారణం ఏంటి, కొడుకును వదిలి తండ్రి ఎందుకు దూరంగా వెళ్లిపోవాలని అనుకున్నాడు వంటి అంశాలతో "ఫాదర్" సినిమా టీజర్ ఆసక్తికరంగా సాగింది. గగనపు సూర్యుడే, వెలుగుల చంద్రుడే, ధరణికి దేవుడే నాన్నా...అంటూ వచ్చిన బీజీఎం సాంగ్ హార్ట్ టచింగ్ గా ఉంది. ఫాదర్, సన్ రిలేషన్ నేపథ్యంగా ఒక బ్యూటిఫుల్ ఎమోషనల్ ఫ్యామిలీ మూవీ చూడబోతున్నామనే ఇంప్రెషన్ ను ఈ టీజర్ కలిగిస్తోంది. నటీనటులు - డార్లింగ్ కృష్ణ, ప్రకాష్ రాజ్, అమృత అయ్యంగార్, నాగభూషణ ఎన్ ఎస్, రమేష్ ఇందిర, అవినాష్, హ్వాన్నవల్లి కృష్ణ, గగన్ బివి, తదితరులు

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512